
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
7
బుధవారం 1 జనవరి 2025





యలమందలలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే అరవిందబాబు

పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం

- గత ఐదేళ్లలో అంతటా దోపిడీ.. విధ్వంసం
- ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే
- పేదల జీవితాల్లో వెలుగులతోనే నిజమైన సంక్షేమం
- యలమందలలో సాదాసీదాగా చంద్రబాబు పర్యటన
- పిడుగురాళ్ల వైద్య కళాశాలను వచ్చే ఏడాది ప్రారంభిస్తాం



కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో చంద్రబాబుకి ఆశీస్సులు అందజేస్తున్న అర్చకులు



యలమందల(నరసరావుపేట), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా అరాచకం.. విధ్వంసం.. అక్రమాలే. ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయం. ముఖ్యమంత్రి వస్తున్నా రంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించారు. జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారు. ఇలా రాష్ట్రంలో గాడి తప్పిపోయిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఆరు నెలలుగా పాలనను పట్టాలెక్కిస్తున్నాను.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలి పారు. జనవరి నెల పింఛన్‌ను ఒకరోజు ముందుగా మంగళవారం ముఖ్య మంత్రి స్వయంగా పంపిణీ చేసేందుకు పల్నాడు జిల్లా నరసరా వుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక.. పేదల సేవలో.. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలతో రాష్ట్రం నష్టపోయిన విధానం గురించి వివరించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. గడి చిన ఐదేళ్లలో ప్రజలు ఇళ్ల నుంచి స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత సీఎం జగన్‌లా కాకుండా తాను సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యతన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించా లని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుని వృద్ధిలోకి తీసుకురా వాలన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపై పన్నును రద్దు చేశామని, చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత తీసుకు న్నట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేం దుకు కఠిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజు లేనని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నా మన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి

(మిగతా 10వ పేజీలో)

సామాన్యుడిలా.. సీఎం

పరదాలు కట్టలేదు.. నిర్బంధాలు లేవు

యలమందల గ్రామానికి మంగళవారం సీఎం చంద్రబాబు వచ్చారు. అయినా.. గ్రామంలో అసాధారణ భద్రత లేదు. పోలీసులు హడావుడి చేయలేదు. అధికారులు, నేతల హడావుడి లేదు. బారికేడ్లు లేవు. పరదాలు కట్టలేదు. ముందస్తు అరెస్టులు లేవు, గృహ నిర్బంధాలు లేవు. ఎక్కడా చెట్లను నరకలేదు. సామాన్యుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు నడుచుకుంటూ వెళ్లారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. వారి మంచి చెడు తెలుసుకున్నారు. వారి భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. పింఛన్ నగదును స్వయంగా అందజేసి వారి గుండెల్లో ఆనందాన్ని నింపారు. మొత్తంమీద గ్రామ వీధుల్లో పర్యటిస్తూ కనిపించినవారిని పలకరిస్తూ అచ్చం ఆ గ్రామపెద్దలా ఊర్లో ముఖ్యమంత్రి పర్యటించారు. మహిళలు అబ్బురపడ్డారు. యువతీయువకులు చంద్రబాబుతో ఫొటోలు తీసుకున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుని మురిసిపోయారు. గ్రామంలోని రామాలయానికి వెళ్లి పూజలు చేశారు. ముఖ్యమంత్రి తమ వీధిలోకి వచ్చి తమను స్వయంగా పలకించడంతో గ్రామస్తులు ఆనందంలో మునిగిపోయారు.



సరికొత్త.. కాంతులు

10

- అంతటా నూతన సందడి
- 2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం
- పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్
- అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు



రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేదిలేదు

తెనాలి మార్కెట్ యార్డు వద్ద ఎరువుల విక్రయాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్

8

కొత్త రైల్వే టైంటేబుల్

పలు రైళ్ల సమయ పట్టికల్లో మార్పు

సీఐలకు తీపి కబురు

- పలువురికి డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి
- జాబితా సిద్ధం చేసిన డీజీపీ కార్యాలయం

10

కొత్త రైల్వే టైంటేబుల్‌లో

పలు రైళ్ల సమయ పట్టికల్లో మార్పు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2025 నూతన సంవత్సరం ప్రారంభ రోజైన జనవరి 1వ తేదీ నుంచి గుంటూరు డివిజన్‌లో ప్రయాణించే పలు రైళ్ల సమయాలను రైల్వే శాఖ మార్పు చేసింది. రైలు నంబరు 12734- లింగంపల్లి - తిరుపతి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ ఇక నుంచి గుంటూరుకు రాత్రి 10.45 గంటలకు వచ్చి 10.55కి బయలుదేరుతుంది. లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12796) వేగాన్ని పెంచారు. దీని వలన ఈ రైలు ఉదయం 9.10కి గుంటూరుకు వచ్చి 9.12 గంటలకు బయలుదేరుతుంది. ధర్మవరం- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17216) వేకువజామున 4.20 గంటలకు వచ్చి 4.25కి, యశ్వంత్‌పూర్ - పూరీ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (22884) ఆదివారం ఉదయం 11.10 గంటలకు వచ్చి 11.15కి, యశ్వంత్‌పూర్ - హౌరా వీక్లీ ఎక్స్‌ప్రెస్ (22832) సాయంత్రం 4.30 గంటలకు వచ్చి 4.35కి బయలు దేరుతుంది. ఇక నుంచి తిరుపతి - సికింద్రాబాద్ (20702) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.40 గంటలకు వచ్చి 7.45కి, భువనేశ్వర్ - బెంగళూరు సిటీ (18463) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.30 గంట లకు వచ్చి 8.35కి, నంబరు.వాస్కోడిగామ - షాలిమార్ (18048) అమరావతి ఎక్స్ ప్రెస్ రాత్రి 8.20 గంటలకు వచ్చి 8.25కి, రేపల్లె - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ((17646) ఉదయం 8.45కి వచ్చి 8.50కి, సికింద్రాబాద్ - రేపల్లె ఎక్స్‌ప్రెస్ (17645) సాయంత్రం 6.30 గంటలకు వచ్చి 6.35కి, కాచిగూడ - రేపల్లె ఎక్స్‌ప్రెస్(17625) వేకువజామున 4.05 గంటలకు వచ్చి 4.10కి, నాగర్‌సోల్ - నరసపూర్ బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ (17232) వేకువ జామున 5.05 గంటలకు వచ్చి 5.10కి, సికింద్రాబాద్ - తిరువనంత పురం శబరి ఎక్స్‌ప్రెస్(17230) సాయంత్రం 4.50 గంటలకు వచ్చి 5.00కి, యశ్వంత్ పూర్ - మచిలీపట్నం (17212) కొండవీడు ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ గుంటూరుకు వేకువ జామున 3.20 గంటలకు వచ్చి 3.25కి బయలుదేరి వెళతాయి.

అక్రిడిటేషన్‌ల కాల పరిమితి మరో రెండు నెలలు పొడిగింపు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ప్రభుత్వం మం జూరు చేసిన అక్రిడిటేషన్‌ల కాల పరిమితిని ఫిబ్రవరి 28 వరకు పొడి గించి నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ గుంటూరు డీడీ అబ్దుల్ రఫీక్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అక్రి డిటేషన్‌లు పొంది ఆయా మీడియా సంస్థల్లో ప్రస్తుతం పనిచేస్తున్న పాత్రికేయుల పేర్లతో కూడిన తాజా జాబితాను మీడియా సంస్థలు 2025 జనవరి రెండో తేదీన సాయంత్రం 5 గంటలలోగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ గుం టూరు బ్రాడీపేటలోని కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆ జాబితాను కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ ఆమోదంతో రీజనల్ మేనేజర్, ప్రజారవాణా, గుంటూరు వారికి బస్సు పాసుల పొడిగింపునకు, అక్రి డిటేషన్ కార్డులపై స్టిక్కర్ అంటించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

4న విజ్ఞాన్స్ వర్సిటీలో అభ్యుదయ రైతులకు పురస్కారాలు

గుంటూరు(విద్య),డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 4న విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు 'అభ్యుదయ రైతుల పురస్కారాలు 2025' పేరుతో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విష యాన్ని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'అభ్యుదయ రైతుల పురస్కారాలు 2025' వాల్ పోస్టర్లను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవ రాయలు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ వ్యవసాయ సంచాలకులు ఎస్. డిల్లీ రావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో వ్యవసాయ రంగంలో విశేషంగా దిగుబడి సాధిస్తున్న ప్రతిభావంతులైన 250 మంది అభ్యుదయ రైతు దంపతులను ఎంపిక చేసి సంక్రాంతి సంబరాల్లో పురస్కారాలు అందజేస్తారని తెలిపారు.

రైతులను ఇబ్బందికి గురిచేస్తే సహించం : మంత్రి నాదెండ్ల

- మార్కెట్ యార్డు వద్ద ఎరువుల విక్రయాలను పరిశీలించిన మంత్రి
- సకాలంలో ఎరువులు ఇవ్వడంలేదన్న రైతులు
- అధికారులపై నాదెండ్ల ఆగ్రహం

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సాగుకు అవసరమైన ఎరువుల పంపిణీ విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఎరువుల కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన 'ఎరువుల కోసం రైతన్నల ఇక్కట్లు'అనే కథనంపై మంత్రి మనోహర్ స్పందించారు. అదే రోజు పట్టణంలోని మార్కెట్ యార్డు గోదాములో జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో విక్రయాలు జరుపుతున్న కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అప్పటికే రైతులు ఎరువుల కోసం ఎదురుచూస్తున్న తీరును గమనించి వారితో మాట్లాడారు. తాము మూడు రోజులుగా తిరుగుతున్నామని అధికారులు తమపై విరుచుకుపడుతున్నారే తప్ప ఎరువులు అందించడంలేదని వాపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ గోదాము వద్ద పడిగాపులు కాస్తున్నామని వివరించారు. దీంతో



ఎరువుల కోసం పడిగాపులు తప్పడంలేదని మంత్రికి తెలుపుతున్న రైతులు

అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మంత్రి దగ్గరుండి రైతులతో బయోమెట్రిక్ ద్వారా ఎరువులు కొనుగోలుకు వేలు పెట్టించి వివరాలు నమోదు చేయించారు. స్టాక్ పాయింట్ రికార్డులో అందుబాటులో ఉన్న ఎరువులను పరిశీలించారు. కేంద్రంలో ఒక్కరే సిబ్బంది ఉంటాన్ని గుర్తించి మరోకరు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. అతడు అక్కడ లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించి తనతో మాట్లాడించాలని అధికారులను ఆదేశించారు. ఎంత సేపటికి అందుబాటులోకి రాకపోవడంతో మెమో జారీచేయాలన్నారు. మార్కెడ్ యార్డు సెక్రటరీని పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఏమయ్యారని నిలదీశారు. ఏడీఏ ఉషారాణి, ఏవో ప్రేమసాగర్‌లను ఎరువులు, పురుగుమందుల ప్రైవేట్ వ్యాపారులు ఎమ్మార్పీ నిబంధనలు పాటించకుండా స్టాక్ బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మరో మారు ఇటువంటి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేదే లేదని హెచ్చరించారు. అనంతరం మీడి యాతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం చూసి చూసి మార్కెట్ యార్డుకు వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. ఇకపై రైతులకు ఎరువుల విషయంలో ఎక్కడా కూడా పొరపాటు జరగకుండా బాధ్యత తీసుకుంటామన్నారు. నందివెలుగులో కూడా ఎరువులు విక్రయాలకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు



గ్రామంలో రైతుల నుండి భూ సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తోందని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. మండలంలోని బుర్రిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకుని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూశాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నా మన్నారు. అందుకు గానూ జిల్లాలో 18 మండలాల్లో 222 గ్రామాల్లో రైతు సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో అన్నదాతలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకూ జరిగిన సదస్సుల ద్వారా 3452 అర్జీలు వచ్చాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించే విధంగా చేర్యలు చేపట్టామన్నారు. సబ్‌కలెక్టర్ సంజనాసిన్హా, ఇండిపెండెంట్ చార్జ్ తహసీల్దార్ పవార్ స్వాప్నిల్ జగన్నాథ్, తహసీల్దార్ గోపాలకృష్ణ, ప్రెసిడెంట్ పరుచూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

మండలంలోని బుర్రిపాలెంలో కలెక్టర్ నాగలక్ష్మి పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకే నేరుగా కలెక్టర్ వెళ్లి వారికి పింఛన్ సొమ్మును అందించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పింఛన్ల పంపిణీపై ఆమె పలువురి నుండి వివరాలు సేకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ పరుచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బుర్రిపాలెంలో రెవెన్యూ సదస్సుకు 16

బుర్రిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు 16 అర్జీలు అందినట్లు తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ తెలిపారు. అందులో రెవెన్యూ సమస్యలకు సంబం ధించి రెండు అర్జీలు రాగా, మిగిలినవి రేషన్ కార్డులు మొదలైన వాటికి సంబంధించినవని తెలిపారు.



బుడితి రాజశేఖర్‌ను సన్మానిస్తున్న వీసీ శారద జయలక్ష్మి, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణ

రైతుల ఒత్తిడిని పరిష్కరించే బాధ్యత శాస్త్రవేత్తలదే

- వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్

గుంటూరు సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని పరిష్కరించే బాధ్యత శాస్త్రవేత్తలు, పరిశోధకులదేనని వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బుడితి రాజశేఖర్ అన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృష్ణ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన విద్యార్థులు, శాస్త్రవేత్తల చర్చ గోష్ఠి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ రామచంద్రరావు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు ఆచరిస్తున్న పాతపద్ధతులను వీడుతూ కొత్త పద్ధతులను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలను రూపొం దించాలని శాస్త్రవేత్తలను కోరారు. దారిద్ర్యరేఖకు దిగువ పరిస్థితులు, విద్యా విధానంలో మార్పులు, జవాబుదారీ తనం మొదలగు విషయాల గురించి విద్యార్థులతో ముఖా ముఖి చర్చించి వారిని ఉత్సాహపరిచారు. వీసీ శారద జయలక్ష్మి మాట్లాడుతూ రాజశేఖర్ ఐఏఎస్‌గా ముప్పై రెండేళ్లపాటు వివిధ శాఖలలో పనిచేసి పలు నూతన పథ కాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వెనుకబడిన జిల్లాలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌ను యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, అధి కారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరి శోధన సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణ,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఆక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ ఏవీ రమణ , డీన్ ఇంజినీరింగ్ డాక్టర్ ఏ మణి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్

- విజేతలుగా బీహార్, తమిళనాడు జట్లు

నరసరావుపేట టౌన్, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి) : నరసరావుపేట కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో జరుగుతున్న నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు మంగవారంతో ముగిశాయి. విజేతలుగా బీహార్, తమిళనాడు జట్లు నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో బీహార్ మొదటి స్థానంలో, ఛత్తీస్‌గఢ్ రెండో స్థానంలో, తమిళనాడు మూడో స్థానంలో నిలిచాయి. అండర్-17 బాలిక విభాగాలలో ప్రథమ స్థానంలో తమిళనాడు, ద్వితీయ స్థానంలో కర్ణాటక, తృతీయ స్థానంలో హర్యానా జట్లు నిలిచాయి. కాగా, అండర్-12 బాలుర విభాగంలో తమిళనాడు జట్టు మొదటి, జమ్ముకాశ్మీర్ రెండవ, ఆంధ్రప్రదేశ్ మూడో స్థానం పొందాయి.



విజేత బాలికల జట్టుకు బహుమతులు అందజేస్తున్న స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు



అండర్-17 విజేత బాలుర జట్టుకు బహుమతులు పంపిణీ చేస్తున్న స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

అండర్-12 విభాగంలో ఏపీకి మొదటి స్థానం

అండర్-12 బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ మొదటి, కర్ణాటక రెండవ, తమిళనాడు మూడు స్థానం సాధించాయి.విజేతలకు స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు,డైరెక్టర్ కోమాటినేని నాస రయ్య, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి బహుమతులు పంపిణీ చేశారు.ఇండి యన్ ఫ్లోర్‌బాల్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ దీపేంద్ర ఆర్య, అబ్జర్వర్ పంకజ్, ఏపీ ఫ్లోర్ బాల్ సెక్రటరీ కేజె జోసెఫ్, ప్రిన్సిపాల్ బర్నబాస్ క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, అకాడమిక్ కోఆర్డినేటర్ హేమంత్ పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

ఎస్పీ కార్యాలయం ఎదుట న్యాయవాదుల నిరసన

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై దాడి చేసిన పొన్నూరు పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళవారం పలువురు న్యాయవాదులు గుంటూరులోని ఎస్పీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసు అధికారుల సూచన మేరకు ఆందోళన విరమించి, అనంతరం ఎస్పీని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై డీఎస్పీ చర్చించి నాలుగు రోజులు గడువిస్తే కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఉపయోగ లేదన్నారు. ఈ మొత్తం వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీసులపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, మాజీ అధ్యక్షుడు శాంత కుమార్, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, పొన్నూరు న్యాయ వాదులు జీఎస్ రాయల్, జయరాజ్, పీ నాగేశ్వరరావు ఎం వర్ధన్ రావు, షేక్ కరిముల్లా రాజా రావు పాల్గొన్నారు.

మల్లికహత్య కేసులో నిందితుల అరెస్టు

పెదకాకాని, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నంబూరులో జరిగిన షేక్ మల్లిక(29) హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, పెదకాకాని మండలం నంబూరుకి చెందిన షేక్ మల్లికకు, అదే గ్రామానికి చెందిన షేక్ అక్బర్‌తో పదిహేనేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఏడు సంవత్సరాలకు, భర్తను, పిల్లలను వదిలేసి నంబూరుకి చెందిన యువకుడు ప్రేమ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఆ తర్వాత నంబూరు నుంచి గుంటూరు లోని బాలాజీనగర్‌కు కాపురాన్ని మార్చారు. అక్కడ ఉంటుండగా ప్రత్తిపాడుకు చెందిన అబ్దుల్ రెహమాన్ అనే యువకుడితో మల్లికకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో ఆమె కోసం రూ.15 లక్షల వరకు రెహమాన్ ఖర్చు చేశాడు. తొమ్మిది నెలల క్రితం గుంటూరు నుంచి నంబూరుకు కాపురం మార్చారు.

ఇక్కడ విజయ భాస్కర్‌నగర్‌లో ఉంటూ స్థానికంగా నివసించే యువకుడు నాగబాబుతో మల్లిక వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని రెహమాన్‌కు మల్లిక చెప్పింది. నాగబాబుతో సహజీవనం చేస్తున్నాను అని, రెహమాన్ ఇంటికి రావద్దని చెప్పింది. నాగబాబుతో కలిసి ఉన్న వీడియోలను రెహమాన్‌కు షేర్ చేసింది. మల్లికను తానే దక్కించుకోవాలని భావించిన రెహమాన్, ఆమెను వశీకరణ చేసుకోవాలని అనుకున్నాడు. అందుకోసం అగతవరపాడు సమీపంలోని ఒక అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న ఢిల్లీకి చెందిన షేక్ జానబ్ మహమ్మద్‌ని కలిశాడు. వశీకరణ చేయాలంటే రూ.3 లక్షలు ఖర్చవుతుందని, మల్లికకు సంబంధించిన దుస్తులు, జుట్టు, ఇతర వస్తువులు తీసుకురావాలని చెప్పాడు. ఇందుకు అంగీకరించిన రెహమాన్ అవన్నీ తీసుకొచ్చి ఇచ్చాడు. వశీకరణ చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో, మలికను హత మార్చాలని రెహమాన్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం రూ.3 లక్షల సుపారిని ప్రకాశం జిల్లా పామర్రు మండలం పడమట కట్ట కిందపల్లికి చెందిన ఎర్రబల్లి కాజా రసూల్, గుంటూరు శుద్ధపల్లి డొంక ప్రాంతానికి చెందిన మానిపాటి స్వప్నలతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గత ఏడాది డిసెంబరు 29న మహమ్మద్, కాజా రసూల్, స్వప్నలు ముగ్గురు ద్విచక్రవాహనంపై వచ్చి, ఆమె గొంతును పట్టుకొని ఒకరు పిసికారు, మరొకరు ఆమె చున్నీతో మెడకు చుట్టి గట్టిగ లాగారు. బయట నుంచి ఎవరు రాకుండా స్వప్న కాపలా ఉంది. మల్లిక మృతి చెందిన తర్వాత అక్కడి నుంచి ముగ్గురు పారిపోయారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో పెదకాకాని నారాయణస్వామి, ఎస్సై మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'సింగరయ్య కొండలో అక్రమ క్వారీయింగ్ ఆపండి'

మేడికొండూరు, డిశంబర్ 31(ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలం పేరేచర్ల సమీపంలోని సింగరయ్య స్వామి కొండలో కొందరు అక్రమంగా క్వారీయింగ్ చేస్తున్నారని, దీని వెంటనే ఆపాలని కోరుతూ గుంటూరులోని మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు మంగళవారం పేరేచర్ల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ కొండను అక్రమార్కులు ఇరువైపులా, కొండ వెనుక వైపు నుంచి రిగ్గింగ్, బ్లాస్టింగ్‌లతో తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

చండీగఢ్-గుంటూరుకు ఎన్‌డీపీ మద్యం అక్రమ రవాణా

- 'పుష్ప' సినిమా తరహాలో అక్రమ రవాణా వాహనం
- అదుపులో ముగ్గురు నిందితులు
- ఎక్సైజ్ శాఖ డీసీ డాక్టర్ కే శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎవరికి అనుమానం రాకుండా నాన్ డ్యూటీ పెయిడ్ (ఎన్‌డీపీ) మద్యం అక్రమ రవాణాకు పండ్లు విక్రయించే వాహనం తరహాలో ఓ ప్రత్యేక వాహనాన్ని తయారు చేయించిన ఘనుడి బండారం బయటపడింది. గుంటూరు, నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ఈ మద్యం విక్రయిస్తున్నాడు. పక్క సమాచారంతో నిందితులను గుంటూరు వన్ టౌన్ ఎక్సైజ్ శాఖాధికారులు పట్టుకుని, వారి నుంచి 120 మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గుంటూరు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసరావు వెల్లడించారు. గుంటూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నరసరావుపేట జిల్లా రొంపిచర్ల మండలం తుంగపాడుకి చెందిన వ్యక్తులు బోటపాటి బాలకృష్ణ, ముద్ర మస్తాన్‌రావు, అనపర్తి యాకోబు. వీరిలో ప్రధాన నిందితడు బాలకృష్ణ గతంలో రెండు పర్యాయాలు ఇదేవిధంగా



నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ శాఖ డీసీ శ్రీనివాసులు, ఈఎస్ అరుణ కుమారి, ఏఈఎస్ మారయ్య బాబు, సీఐ లతా తదితరులు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, వాహనం

ఎన్‌డీపీ మద్యం తీసుకొచ్చి అరెస్టు అయ్యాడు. ఇప్పుడు మూడో కేసు కూడా అతనిపై నమోదైంది. టాటా ఇన్ ప్రా మినీ ట్రక్కును ఎన్‌డీపీ మద్యం అక్రమ రవాణా కోసం 'పుష్ప' సినిమా తరహాలో తయారు చేయించారు. మూడు నెలల క్రితం చండీగఢ్ ఎన్‌డీపీ మద్యం 20 కేసులు కొనుగోలు చేసి తుంగపాడులో దాచి పెట్టారు. 10 కేసులు విక్రయించగా, ఇంకా 10 కేసుల మద్యం మిగిలి ఉంది. బాలకృష్ణ వద్ద ఈ మద్యం ఉన్నట్లు గుంటూరు వన్ టౌన్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బాలకృష్ణకు పట్టుకునేందుకు ఒక పథకం ప్రకారం ఎ క్సైజ్ సిబ్బంది ముందుకువెళ్లారు. తమకు మద్యం కావాలనే విషయాన్ని ఓ మధ్యవర్తి ద్వారా బాలకృష్ణకు కబురు పంపించారు. దీంతో, ఐదు మద్యం సీసాలను తీసుకుని ఎన్టీఆర్ మానస సరోవరం వద్దకు బాలకృష్ణ వచ్చాడు. అక్కడ కాపుగాచి ఉన్న వన్ టౌన్ ఎక్సైజ్ సిబ్బంది అతన్ని అదుపులో తీసుకున్నారు. బాలకృష్ణ విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 120 మద్యం సీసాలను, ఓ వాహనాన్ని సీజ్ చేసినట్లు డీసీ పేర్కొన్నారు. సమా వేశంలో గుంటూరు ఈ ఎస్ అరుణ కుమారి, ఏఈఎస్ ఈడే మారయ్య బాబు, వన్ టౌన్ సీఐ లత, సిబ్బంది పాల్గొన్నారు.

డిఫెన్స్ మద్యం విక్రయిస్తుండగా అరెస్టు

డిఫెన్స్ మద్యం విక్రయిస్తుండగా ఒకరిని అరెస్టు చేసి, 35 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు.గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌కి చెందిన దుంప దశరథ రామిరెడ్డి గతంలో ఇండియన్ ఆర్మీలో పని చేశాడు. ప్రస్తుతం గుంటూరు ఆర్మీ క్యాంటీన్ వద్ద మద్యం కొనుగోలు చేసి తాను నివాసం ఉండే ప్రాంతంలో అధిక ధరలకు అమ్ముకుంటున్నాడు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖాధికారులకు అందిన సమాచారంతో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 35 ఫుల్ బాటిళ్ల డిఫెన్స్ మద్యం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	107,115,126
చికెన్ విత్ స్కిన్	204.00
చికెన్ స్కిన్ లెస్	214.00

53,319 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 58,387 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 53,319 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 51,513 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	14000	334	7500	14000
నెంబరు. 5	8000	13000	నెంబరు.5	8000	12500
273	8000	10700	273	9000	11500
341	8000	14000	341	8000	14000
4884	-	-	4884	10500	12000
సూపర్ 10	10500	13000	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	16500	తేజ	8000	16300
బ్యాడిగి	7500	13000	బ్యాడిగి	9000	14000
దేవనూరు డీలక్స్	8500	15000	దేవనూరు డీలక్స్	9000	13000
తెల్లకాయలు	4000	11500	తెల్లకాయలు	4000	10000

ప్రజలకు ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కు మార్, గల్లా మాధవి, మొహమ్మద్ నసీర్‌లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో కొత్త సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : దేగల ప్రభాకర్


దేగల ప్రభాకర్

గుంటూరు నగర, రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఆయన ఆకాంక్షించారు.

సంతోషాలతో తలుపు తట్టిన 2025

● పిల్లి మాణిక్యరావు

ఒక రోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పింఛన్లు ఇవ్వడంతో 2025 సంవత్సరం సంతోషాలతో తలుపు తట్టిందని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. ఆ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రతినెల 1వ తేదీకే అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధికారం చేప ట్టిన నాటి నుంచి ఎటువంటి ఆర్భాటాలు లేకుండా పండగలు, ఆదివారాలు వస్తే ఒకరోజు ముందే పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.

మహిళా ప్రాంగణంలో మెడికల్, దుస్తుల తయారీకి శిక్షణ

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డులోని మహిళా ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జనరల్ డ్యూటీ(మెడికల్ అండ్ హెల్పర్), ఫ్యాబ్రిక్ కట్టర్(దుస్తుల తయారీ)లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేనే జర్ బీ రమాశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాబ్రిక్ కట్టర్ శిక్షణకు 8వ అర్హత ఉండి, 18 నుంచి 40 సంవత్సరాలలోపు మహిళలు అర్హులని 60రోజుల పాటు శిక్షణ ఇస్తా మని తెలిపారు. అదేవిధంగా జనరల్ డ్యూటీ కోర్సులో ప్రవేశానికి పదో తరగతి అర్హత ఉండి 18 నుంచి 40సంవత్సరాల లోపు మహిళలు అర్హులని తెలిపారు. ఈ శిక్షణ 75రోజులు పాటు అందిస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని ప్రాంగణా న్ని లేదా 8333921344లో సంప్రదించాలని సూచించారు.


పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గల్లా మాధవి


పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్

అర్హులైన అందరికీ పింఛన్లు, ఇళ్ళ మంజూరుకు కృషి

● పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ఇళ్ల మంజూరు చేయించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి చెప్పారు. నియోజకవర్గంలోని నల్లచెరువు 19వ లైన్‌లో మంగళవారం ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకటో తేదీ వచ్చిందంటే వృద్ధుల, వితంతువులు ఇతర పింఛనుదారుల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొంటుందని అన్నారు. పింఛనుదారుల కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె చెప్పారు. ఒకటో తేదీ సెలవు కావడంతో ఈసారి ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేశామని, గతంలో రెండుసార్లు కూడా ఇలానే ఒక రోజు ముందుగానే పింఛను పంపిణీ చేశామని ఆమె గుర్తుచేశారు. పింఛను తీసు కుంటున్న పురుషుడు చనిపోతే వెంటనే అతడి భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధా నాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని, తద్వారా రాష్ట్రంలో 5,402 మందికి స్పౌజ్ క్యాటగిరీ కింద కొత్తగా పింఛన్లు అందనున్నాయని ఆమె చెప్పారరు. కార్యక్రమంలో పరిశీలకుడు సింహాద్రి కనకాచారి, రబ్బాని, తన్నేరు కృష్ణ, మొహమ్మద్ రఫీ, సయ్యద్ ఆదాంసా, టెంట్ హౌస్ బాబు, ఇమ్రాన్, ఇలియాజ్, కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అత్యధిక పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం : నసీర్

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం పేదలకు దేశంలోనే అత్యధిక పింఛను అందజేస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో మంగళవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు తన సంతకంతో పేద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛను భారీ మొత్తంలో పెంచామన్నారు. లబ్దిదారులు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వ సెలవు వస్తే ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. లబ్ధిదారుడు రెండు నెలలు పింఛను తీసుకోకపో యినా తరువాత నెలలో మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునేలా వెసులుబాటు కల్పించా మన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 90 శాతం మందికి పింఛను అందించామన్నా రు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, కనకదుర్గ, యర్రి ధనలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, జాగర్లమూడి శ్రీనివాస్, కోట పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, అల్లం బాజీ, జ్యోతుల జస్వంత్, రాజా, జాడ సురేష్, శేఖర్, గుడిపల్లి వాణి, శంకర్, నాగేశ్వరావు, నవీన్, హుస్సేన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలువలు విస్మరించకుండా లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలి

● మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, మన్నవ సుబ్బారావు తదితరులు

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నీతి నిజాయితీ, విలువలు విస్మరించ కుండా నూతన లక్ష్యాలతో ముందుకు పోవాలని ఏఎస్ రామకృష్ణ అన్నారు. గుంటూరు కృష్ణ నగర్‌లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేలండర్‌ను, డైరీని ఆయన మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమానికి బ్రహ్మకుమారీ సంస్థ నిర్వాహకులు ఉమారాజేశ్వరి అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ.. కోటి ఆశలతో, కొత్త కోరికలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారన్నారు. నూతన లక్ష్యాలను చేరుకునే విధంగా శ్రమించాలన్నారు. మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని సరికొత్త ఆశలు, ఆశయాలతో కొత్త సంవత్సరంలో ముందుకు పోవాలన్నారు. చెడు వ్యసనాలను విడనాడి, సత్సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తీభాయి, నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సీవీ రేణుక

మున్సిపల్ స్కూళ్లలో డీఈవో ఆకస్మిక తనిఖీ

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని మున్సిపల్ స్కూళ్లలో డీఈవో సీవీ రేణుక మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొత్తపేటలోని కాసు శాయమ్మ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలల్ని ఆమె పరిశీ లించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలిం చారు. పది విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ఏడాది పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతులు విద్యార్థులకు నిర్వహించాలని సూచించారు.

విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

నూతన సంవత్సర వేడుకలు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ ఆధ్వర్యం లో బృందావన్‌గార్డెన్స్‌లోని సత్యా ఇన్వెస్టిగేషన్ సర్వీసెస్ కార్యాలయంలో 2024కు వీడ్కోలు పలుకుతూ 2025కు స్వాగతిస్తూ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్య నారాయణ, వెస్ట్ డీఎస్పీ జయరామ్‌లతో కలిసి విశ్రాంత ఏఎస్పీ లక్ష్మీనారాయణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విశ్రాంత పోలీసు అధికారుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. డీఎస్పీ జయరామ్ మాట్లాడుతూ విశ్రాంత పోలీసులకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్ర మంలో అసోసియేషన్ సభ్యులు రంగప్రసాద్, చక్రపాణి, కేవీ నారాయణ, బీవీ సుబ్బారెడ్డి, భూపాల్ సింగ్, వైటీ నాయుడు, కృష్ణప్రసాద్, బోయపాటి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.


కేక్ కట్ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు

ఘనంగా గ్రీన్ కలర్ డే వేడుకలు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లిష్ మీడియం హై స్కూల్లో గ్రీన్ కలర్ డే ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆకుపచ్చ ప్రాధాన్యాన్ని తెలియ జేసేలా బాలబాలికలు దుస్తులు ధరించి, ఆకు కూరలు, కూరగాయలు, పండ్ల వైజ్ఞానిక ప్రద ర్శన నిర్వహించటంతో పాటు ఉపన్యాసాలు, నృత్యరూపకాలు, ప్రదర్శించారు. ఈ సందర్భం గా కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ సమస్త మానవాళితో పాటు సకల జీవచరాలను కాపాడుతున్న పర్యావరణంలో భాగమైన చెట్లను పెంచటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులను చైతన్యపరిచారు. అనంతరం ఉపాధ్యాయులకు మొక్క లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


గ్రీన్ కలర్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, కన్నా మాస్టారు



యలమందల గ్రామంలోని రామాలయంలో సీఎం చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు



చంద్రబాబుతో యువతి సెల్ఫీ..



చంద్రబాబుకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యేలు యరపతినేని, కన్నా, బ్రహ్మారెడ్డి



ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబుతో నేతలు



మాట్లాడుతున్న డాక్టర్స్ సెల్ రాష్ట్ర నేత కడియాల వెంకటేశ్వరరావు



పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం

(7వ పేజీ తరువాయి)

కష్టాల రాకుండా చూసుకుంటామని తెలిపారు.

గోదావరితో తెలుగుతల్లికి జలహారతి

కూటమి ప్రభుత్వం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి పడతామన్నారు. నదుల అనుసందానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, 300 టీఎంసీలని ఒడిసిపట్టి పల్నాడు జిల్లా మీదగా బనకచర్లకు తరలిస్తే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

త్రికోటేశ్వరస్వామికి పూజలు

యలమందల గ్రామంలో పర్యటన అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గంలో కోటప్పకొండకు వెళ్లారు. కొండపై శ్రీత్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదం, వస్త్రాన్ని అర్చకులు చంద్రబాబుకు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. కోటప్పకొండలో అభివృద్ధిపై అధికారులు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. నిలిచిపోయిన రోప్ నిర్మాణాన్ని గుర్తు చేసి, పాతకోటేశ్వరస్వామి దేవాలయానికి సోపాన మార్గం నిర్మించాలని కోరారు. కోటయ్య తిరునాళ్లకు నిధులు కేటాయించాలని కోరగా చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. అంతకముందు అర్చకులు, ఈవో చంద్రశేఖరరావు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావుతో పాటు డాక్టర్ కోడెల శివరాం తదితరులు పాల్గొన్నారు.

యలమందల బాధ్యత నాదే...

యలమందల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చంద్రబాబు తెలిపారు. ఆ బాధ్యత తాను తీసుకుంటానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామంలోని పట్టాల కుటీర పరిశ్రమ ఎందరికో ఉపాధి ఇస్తున్నదన్నారు. గ్రామంలో చదువుకున్న వారు ఎక్కువగానే ఉన్నారన్నారు. వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు హుషారుగా ఉన్నారని తెలిపారు. బుడిగజంగాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని అందరూ ఇళ్లకు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యమంత్రి వరాలు..

- పిడుగురాళ్ల వైద్య కళాశాలను ఈ ఏడాదే ప్రారంభించాల్సింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన కళాశాలలోని పనులను ఏడాదిలోపు పూర్తి చేస్తాం. వచ్చే ఏడాది తరగతులను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాను.
- లెదర్ పార్కుపై ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రణాళికను రూపొందిస్తే పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేస్తాం.
- యలమందల గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణానికి డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కోరిన విధంగా నిధులు మంజూరు చేస్తాం. అధికారులు అంచనాలు తయారు చేస్తే త్వరలోనే మండపాన్ని పూర్తి చేస్తాం.
- గ్రామంలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.24 లక్షల బకాయిలు ఉన్నాయి. వాటిని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
- వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తాం.



పేదల సేవ సభకు హాజరైన మహిళలు





కోటప్పకొండలో చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు





కోటప్పకొండను పరిశీలిస్తున్న బాబు





సరికొత్త.. కాంతులు

అంతటా నూతన సందడి

2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం

పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్

అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు

గుంటూరు, బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పల్లె.. పట్టణం అన్న తేడా లేకుండా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. మంగళవారం అర్ధరాత్రి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ.. 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి బాణసంచా కాల్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యా సంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఆలయాలు, చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చర్చిల్లో క్యాండిల్స్ వెలిగించి భక్తిశ్రద్ధలతో ఏసును కీర్తించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. వ్యాపార, విద్యా సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొనుగోలుదారులతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు కిటకిటలాడాయి.

కడగండ్లు దాటుకుని..

ఊహించని ఉపద్రవాలు వాటి తాలూకూ నష్టాలు, కడగండ్లను అధిగమించి నేడు కాంతులీనే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిందేకు ప్రజలు సిద్దమయ్యారు. చేదు జ్ఞాపకాలను వదిలించుకుని, తీపి గుర్తులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా గుంతల మయంగా మారిన రోడ్లు.. ప్రమాదాలు ప్రజలు వేధించాయి. కూటమి ప్రభుత్వం రాకతో రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇసుక దోపిడీతో నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోగా, కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీతో వారికి చేతి నిండా పని దొరికింది. రాజధాని అమరావతిని పాడుబెట్టిన గత ప్రభుత్వం అక్కడ లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీయగా, కూటమి ప్రభుత్వం రాకతో రాజధాని ప్రాణం పోసుకుంది. తిరిగి అక్కడ లక్షల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. వంట గ్యాసు భారం మోయలేని జనసామాన్యంపై ఉచిత గ్యాస్ సిలిండర్ ఊరట నిచ్చింది. వచ్చే ఏడాది మరో రెండు సిలిండర్లు రానుండడంతో వారు ఆనందంగా ఉన్నారు. పింఛన్లను ఒక్కసారిగా భారీ మొత్తంలో పెంచడమే కాకుండా, టంచనుగా ఇస్తుండడంతో పింఛనుదారుల ఆనందానికి అవధులు లేవు. సమాజంలో అన్ని వర్గాలు గతం తాలూకా ఇబ్బందులు, కష్టాల నుంచి బయట పడి సంతోషంగా ఉన్నారు. దీంతో చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.





గుంటూరు బ్రాడీపేట సాయిబాబా గుడిలో భక్తులు



గుంటూరు : పునీత ఆగ్నేసమ్మ దేవాలయంలో క్యాండిల్స్ వెగిలిస్తున్న భక్తులు



గుంటూరు : డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

భారీగా మోహరించిన పోలీసులు

నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఎక్కడికక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల ఎస్పీలు సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, తుషార్‌డూడీల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నుంచే పోలీసులు భారీగా ఎక్కడికక్కడ మోహరించారు. గుంటూరు, బాటప్ల, నరసరావుపేటతో పాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కేరింతలతో ద్విచక్ర వాహనాలపై యువత చేస్తున్న విన్యాసాలకు చెక్ పెట్టారు. మందుబాబులు వాహనాలపై రెచ్చిపోకుండా ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించి కట్టడి చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు రోడ్లపై మోహరించడంతో యువకుల అతివేగానికి బ్రేక్ పడింది. మరోవైపు లాడ్జీలు, హోటల్స్, అతిథి గృహాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

చీర్స్‌తో వేడుకలు

గుంటూరు(కార్పొరేషన్): నూతన సంవత్సరానికి చీర్స్‌తో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం నుంచి పెద్దఎత్తున మద్యం అమ్మకాలు జరిగాయి. మందు పార్టీలతో న్యూ ఇయర్ వేడుకలను యువత పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. గత ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.249.69 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది అంతకంటే ఎక్కువగానే జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గుంటూరు శ్రీ కన్వెన్షన్, కేసర్ కంటిన్యూ, మెజెస్ డ్రైవ్ పోలీస్ రెస్టారెంట్, మంగళగిరి పరిధిలోని వాల్యూ సిటీ క్లబ్ హౌస్, విజయవాడ క్లబ్‌లలో నైట్ మందు పార్టీ, న్యూ ఇయర్ వేడుకలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో అక్కడ మందుబాబులు ఖుషీఖుషీగా సంబరాలు చేసుకున్నారు. జనవరి ఒకటిన అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాల కోసం బార్లు, వైన్స్‌లకు అనుమతిచ్చారు.







సీఐలకు తీపి కబురు

పలువురికి డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి

జాబితా సిద్ధం చేసిన డీజీపీ కార్యాలయం

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో రేంజి పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని సీఐలకు తీపికబురు అందనున్నది. ఎంతోకాలంగా ఉద్యోగోన్నతి కోసం ఎదురుచూస్తున్న సీఐలు దీనిని నూతన సంవత్సర కానుకగా భావిస్తున్నారు. 1995, 1996, 1999, 2003 బ్యాచ్ ఎస్‌ఐలకు త్వరలో డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి లభించబోతోంది. ఈ మేరకు ఇప్పటికే డీజీపీ కార్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా సీనియారిటీ ప్రకారం 155 మంది సీఐల జాబితాను ఉద్యోగోన్నతి కోసం సిద్ధం చేసింది. రేంజ్‌కి సంబంధించి ఆ జాబితాలో ఉన్న సీఐల వివరాలు ఇలా ఉన్నాయి..

1995 బ్యాచ్: కే వెంకటేశ్వర్లు, బెల్లం శ్రీనివాసరావు, సీహెచ్ చంద్రమౌళి, యూ సత్యనారాయణ, జీ పూర్ణచంద్రరావు, ఎం వెంకట సుబ్బారావు, అళహరి శ్రీనివాస్, కే వేమారెడ్డి, ఎస్ సత్యనారాయణ, టీఎక్స్ అజయ్‌కుమార్, సీ మాణిక్యరావు, సీహెచ్‌వీ శేషయ్య, కేవీ రాఘవేంద్రరావు, మద్ది శ్రీనివాసరావు, పీ కరుణాకర్‌రావు, వీ శ్రీరామ్, ఎస్‌వీ రాజశేఖర్‌రెడ్డి, జీ తిరుమలరావు, ఎస్ శ్రీనివాసులురెడ్డి

1996 బ్యాచ్: ఎస్ శ్రీకాంత్‌బాబు, ఐ శ్రీనివాసన్, ఎస్ రామారావు, పీ మాధవరావు, ఎం లక్ష్మణ్, ఎస్ ఆంథోనీరాజు, పీ కిశోర్‌బాబు, బత్తుల శ్రీనివాసరావు, జీ మంగారావు, బీటీ నాయక్, డీ వెంకన్నచౌదరి, జీ వెంకటేశ్వర్లు, కొంకా శ్రీనివాసరావు, బీ చిన్నమల్లయ్య

1999 బ్యాచ్: బీ రమేష్‌బాబు, ఆర్ ధర్మేంద్రబాబు ఏ అశోక్‌కుమార్, బీ కల్యాణరాజు, యూ సుధాకర్‌రావు, ఏవీ రమణ, ఎం హైమారావు, ఐ వెంకటేశ్వర్లురెడ్డి, షేక్ కరిముల్లాషావలి, ఆర్ఎస్ కిశోర్‌కుమార్, వీ భూషణం, డీ మల్లికార్జునరావు, యూవీ శోభన్‌బాబు

2003 బ్యాచ్: బీ నాగరాజు(2008), షేక్ సుల్తాన్‌బాష(2008), మాకినేని శ్రీనివాసరావు(2008), టీ సంజీవ్‌కుమార్, బీ పాపారావు, టీ విజయకృష్ణ, కొండవీటి శ్రీనివాసరావు, ఏఎస్ రామకృష్ణారెడ్డి, జి.రామారావు, వో దుర్గాప్రసాద్, జీ రవికుమార్, వీ సుధాకర్‌రెడ్డి, బీ కోటేశ్వరరావు, జీ నారాయణ, పీవీ ఆంజనేయులు, మారీడు శ్రీనివాసరావు.

తాగునీటి సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు



ఇంజనీరింగ్ అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనధికార నీటి విక్రయాలకు అడ్డుకట్ట వేయకుంటే చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ లాడ్జి సెంటర్లోని హెచ్ఎల్ఆర్ ట్యాంక్, ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ కాలేజి రోడ్, శ్యామలానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెచ్ఎల్ఆర్లో నెహ్రూనగర్ రిజర్వాయర్ నుంచి వస్తున్ననీరు, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాల రిజర్వాయర్లకు సరఫరాని అడిగి తెలు సుకున్నారు. నీటి సరఫరా విభాగ సిబ్బంది హాజరుని పరిశీలించి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఇతరులు రిజర్వాయర్ పరిసరాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా ట్యాంకర్ల రిజిస్టర్ని తనిఖీ చేసి, అనధికార నీటి విక్రయాలకు చెక్ పెట్టాలని, నిర్ల క్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జేకేసీ కాలేజీ రోడ్డుని పరిశీలించి, సెంటర్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని, మార్కింగ్ చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ వరప్రసాద్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డీఈఈలు రమేష్ బాబు, శ్రీనివాసరావు, మధుసూధన్, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుల గణన జాబితాపై సవరణకు జనవరి 7 వరకు గడువు

ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం ఆఖరి రోజు అని గతంలో ప్రక టించామని, ప్రజలకు మరింత గడువు ఇచ్చేందుకు ప్రభుత్వం జనవరి 7 వరకు పొడిగిం చిందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. నగర ప్రజ లు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని, జాబితాలో తమ వివరాలను సమగ్రంగా ఉండే లా చూసుకోవచ్చని తెలిపారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం కా వాలని, ఎమినిటి కార్యదర్శులు లబ్ధిదారులతో జియోట్యాగ్ చేయించడంలో చొరవ చూపా లని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం నగరపా లక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్య దర్శులు, కాంట్రాక్టర్లతో హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ సీహెచ్ ఓబులేసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, డిప్యూటీ కమి షనర్ టి.వెంకట కృష్ణయ్య, హౌసింగ్ ఈఈ శంకర్రావు, ఉపా సెల్ పీవో రామారావు, డీఈఈలు, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడిగా ఆంజనేయులు

● రాజకీయాలకు అతీతంగా వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

● చాంబర్ ఎన్నికల్లో నిబంధనలు పాటించకుండా విమర్శలు చేయటం హాస్యాస్పదం



ఆంజనేయులను శాలువాతో సత్కరిస్తున్న అధ్యక్షుడు యేల్చూరి, కృష్ణమూర్తి, రాంబాబు తదితరులు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ శాశ్వత గౌరవాధ్యక్షుడిగా ఆతుకూరి ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ మేరకు జిన్నాటవర్ సెంటర్లోని చాంబర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆతుకూరి మాట్లాడారు. చాంబర్ ఆఫ్ కామర్స్ శాశ్వత గౌరవాధ్యక్షుడిగా ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రాజకీయాలకు, కులమతాలకు అతీ తంగా చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ముందుం టుందన్నారు. చాంబర్లో సభ్యత్వాలు పెంచటానికి మరింత చొరవ తీసుకోవా లని, తద్వారా చాంబర్ మరింత బలోపేతమవుతుందన్నారు. వ్యాపారులెవ రైనా చాంబర్లో రూ.5010లతో శాశ్వత సభ్యత్వం పొందవచ్చన్నారు. చాంబర్ ఎన్నికల్లో పోటీ చేసే వారు ఎవరైనా నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల చివరి సమయంలో ఐడీ కార్డులుండాలని, పోలింగ్ వేదికను మార్చాలంటే కుదదన్నారు. సమస్యలేమైనా ఉంటే కార్యవర్గ సమావేశంలో పెట్టాలని, తరు వాత తీర్మానం చేయాలని, కార్యవర్గం ఆమోదించిన తరువాత సమస్యలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించకుండా విమర్శలు చేయకూడదన్నారు. చాంబర్ అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ప్రాంతాలకు అతీతంగా తన సమర్థతపై నమ్మకముంచి గెలిపించటంపై వ్యాపారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం అంజనేయులుకు శాలువాతో సత్కరించి అభినంద నలు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో చాంబర్ కార్యవర్గ నాయకులు తూనుగుంట్ల నాగేశ్వరరావు, ఆతుకూరి నగేష్కుమార్, షరాబు కృష్ణమూర్తి, గొల్లపూడి కాశీ రాంబాబు, కొప్పురావూరి ఏడుకొండలు, అన్నా పూర్ణచంద్రరావు తదితరులున్నారు.

కొర్నెపాడు లేఅవుట్లో లబ్ధిదారుల పునర్పరిశీలన చేయాలి : కలెక్టర్


గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొర్నెపాడు లేఅవుట్లో లబ్ధిదారుల పునర్పరిశీలన చేపట్టాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్లోని వీసీ హాల్లో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి గృహ నిర్మాణ, టిడ్కో, నగర పాలక సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లా డుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లోని పేదలకు ఇళ్ళ, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రాలు ఇచ్చారని చెప్పారు. కొర్నెపాడు లేఅవుట్లో ఇళ్ల మంజూరు చేసిన 2 వేల గృహాలను పునర్ పరిశీలన చేయుటకు జీఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో బృందాల ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలన్నారు. పునర్పరిశీలన అనంతరం జాబితాను రూపొందించాలని, ఆ జాబితాను టిడ్కో ఇళ్ల మంజూరైన లబ్ధిదారుల జాబితాతో చెక్ చేసి లబ్ధిదారుల అర్హతను ధ్రువీకరిం చాలన్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈ శంకరరావు, టిడ్కో ఈఈ ప్రసాద్, జీఎంసీ అడిషనల్ కమిషనర్ ఓబులేషు తదితరులు పాల్గొన్నారు.











నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్‌లోని ఆర్ అగ్రహారం లక్ష్మీ నరసింహ స్వామి గుడి రోడ్డు, అడపా బజార్ నందు జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు, నాణ్యతను స్వయంగా చూసి, అధికారులను అడిగి వివరాలు తెలు సుకున్నారు. తొలుత లక్ష్మీ నరసింహస్వామి గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. తన నియోజకవర్గంలో అవినీతికి తావులేదని, కాం ట్రాక్టు పొందిన వారు ఖచ్చితంగా నాణ్యత ప్రమాణలను పాటిస్తూ, సకాలంలో పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప్పదల సాంబ, నిమ్మల రమణ తదితరు లు పాల్గొన్నారు.



డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి



సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధితో అనారోగ్య పీడితులైన పేదలకు భరోసా లభిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యానికి అవసరమైన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్నామని తెలిపారు. తాజాగా మరో నలుగురికి రూ.8లక్షల చెక్కులను బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశామన్నారు. కార్యక్రమంలో సయ్యద్ అన్వర్, కోట పిచ్చిరెడ్డి, ముప్పా శైలజ, జబీ, జాగర్లమూడి శ్రీనివాసరావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే నసీర్



అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలను రద్దు చేయాలి

● సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్ లక్ష్మయ్య

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంతో అదానీ చేసుకున్న అన్ని రకాల విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. స్థానిక పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్ ఎదుట మంగళ వారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సెకీలో అదానీ అవినీతి జరిగిందని హిండన్‌బర్గ్ నివేదికపై అధికార, ప్రతి పక్షాలు మాట్లాడటం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలన్నారు. లాభాల బాటలో నడుస్తున్న డిస్కమ్‌ను ప్రైవేటీకరణ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంద న్నారు. గతంలో జమ్మూ కశ్మీర్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాడే ఈ విధానాన్ని తిప్పి కొట్టారన్నారు. చండీఘర్‌తో పాటుగా యూపీ తెలంగాణ, హరియాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వ్యతిరేకంగా ఉద్యోగ కార్మికులందరూ సమ్మె చేపట్టబోతు న్నారని అన్నారు. నిరసనల్లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, టీ లక్ష్మణరావు, కే శ్రీనివాసరావు, బీ ముత్యాలరావు, రాంప్రభాకర్, చెన్నకేశవులు, చిష్టీ, షేక్ ఖాసింవలీ, షేక్ మస్తాన్ వలీ, సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు








అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెద పూడి విజయ్‌కుమార్, ఏపీ టూరిజం రాష్ట్ర డైరెక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్‌లు అన్నారు. స్థాని క అంబేద్కర్ భవన్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయ్‌కుమార్, పీ గౌతమ్‌రాజ్‌లకు సన్మా నసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీలకమైన బాధ్యతలు అప్ప జెప్పిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పురోగతి సాధిస్తుందని అన్నారు. ప్రభుత్వం అప్పజెప్పిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. సభకు క్రిస్టియన్ సేవాసంగ్ రాష్ట్ర అధ్య క్షుడు మల్లెల రాజు అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మేడిద బాబూరావు, షేక్ రఫీ, అన్నవరపు కిషోర్, విప్పర్ల భాస్కర్, కే జయసుధ, బొందలపాటి అమరేశ్వరి, విశ్రాంత డీఎస్పీ కే రవికుమార్, హైకోర్టు న్యాయవాది కే మాణిక్యరావు, 41వ డివిజన్ కార్పొరేటర్ స్మిత పద్మజ పాల్గొన్నారు.


విజయ్‌కుమార్, పీ గౌతమ్‌రాజ్‌లను సత్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు





ఎస్సీల సామాజిక సర్వేపై అభ్యంతరాల స్వీకరణ గడువు పొడిగింపు

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కులాల సర్వే, సోషల్ ఆడిట్‌కు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి మధుసూదనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్ప టికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆ సచివాలయ పరిధిలో గల ఎస్సీ కులాల వివ రాలు, ప్రజల సామాజిక తనిఖీ కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాల్సిందిగా కోరినట్లు వెల్లడించారు. ఈ గడువు గతనెల 30తో ముగిసిందని తాజాగా ఈనెల 7 వరకు పొడిగించినట్లు తెలిపారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గుంటూరు(తూర్పు), డిసెంబరు31, (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో విజయలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్ర మంలో సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు హేమలత, సభ్యులు సుమిత్రదేవి, మల్లేశ్వరీ, సుధా మదు, కళ్యాణ గౌరి, సంధ్యరాణి, వెంకటరమణ, సంఘ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా, కరీముల్లా పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి



పశ్చిమ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజీ నుంచి పశ్చి మ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కుల సాగునీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి రేపల్లె కాల్వకు 136 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 139 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.






















అనిర్వచనీయ సేవలకు ఆత్మీయ సన్మానం

- ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులకు ఎస్పీ సన్మానం


ఎస్ఐ శివప్రసాద్, ప్రసాదరావులను సత్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాల పోలీస్‌శాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ కే.శివప్రసాదరావు, కానిస్టేబుల్ ప్రసాద రావులను మంగళవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ ఘనంగా సన్మానిం చారు. ఎస్ఐ కే శివప్రసాద్‌రావు 1983 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో ఉద్యోగంలో చేరి సుమారు 41 సంవత్సరాలు పోలీస్‌శాఖలో విశేష సేవలందించి తుళ్లూరు ఎస్ఐగా ఉద్యోగ విరమణ పొందారు. కానిస్టేబుల్ ప్రసాదరావు 1995లో పోలీస్‌శాఖలో చేరి సుమారు 29 సంవత్సరాలు సర్వీస్ చేసి తాడేపల్లి ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతు, ఎస్బీ డీఎస్పీ సీతారామయ్య,ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, శివరామకృష్ణ, సహోద్యోగులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



జగన్ దుర్మార్గాల నుంచి రాష్ట్రం గట్టెక్కుతోంది

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్
- ఒక్కరోజు ముందే పింఛన్ల పంపిణీ


పేరేచర్లలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణకుమార్

మేడికొండూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ చెప్పారు. పింఛను పంపిణీ సందర్భంగా మేడికొండూరు మండలంలోని పేరేచర్ల వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని, ఆ భారం ఇప్పుడు భరించాల్సి వస్తుందని చెప్పారు. నూతన సంవత్సరంలో పింఛనుదారుల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో ఒక రోజు ముందే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛను అందించారని తెలిపారు. ఇప్పటికే దీపం పథకం అమలు చేశారని, మరి కొద్ది రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమవుతుందని చెప్పారు. మేడికొండూరు మండలంలో 7వేల 873 మంది లబ్ధిదారులకు 3కోట్ల 33లక్షలు అందిస్తామని, అందులో 31 తేదీనే 90శాతం పింఛను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, ఫిరంగిపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు, పేరేచర్ల సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్, జనసేన మండల అధ్యక్షుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాల ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సంక్షే మ పథకాల ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు కన్పిస్తు న్నాయని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళ వారం ఫిరంగిపురంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపి ణీ చేసిన ఆయన మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. మండలంలో 95 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో 65 లక్షల పింఛన్లను కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు నుంచి రూ.15వేలు ఇస్తార న్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీల్లో దీపావళికి దీపం పథకం, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. జగన్ తప్పిదాలను సరి చేయటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నా రు. గత రాష్ట్ర ప్రభుత్వం సెంటు పట్టాల పేరుతో పేదలను అనేక కష్టనష్టాలకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభు త్వం పేదల ఇళ్ల కోసం ఎక్కువగా సాయం చేయటం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వనున్నామన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను సరి చేస్తూ మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. జనవరి 1న అధికారులు, ప్రజలు ఆనందోత్సవాలు చేసుకుంటారని, కనుకనే సీఎం చంద్రబాబు డిసెం బరు 31వ తేదీనే పింఛన్లు అందించామన్నారు. పండుగైనా, ఆదివారం వచ్చినా పంపిణీ కార్యక్ర మాన్ని ముందు రోజే చేయించాలని సీఎం తెలిపార న్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుందనటంలో సందేహం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, కటికల అప్పారావు, కే రామ కోటేశ్వరరావు, ఆరే పున్నారెడ్డి, రామిరెడ్డి, పీ హృదయ రాజు, కోటా శేషారావు తదితరులు పాల్గొన్నారు.





సామాజిక పింఛన్ల పంపిణీలో నూతన అధ్యాయం


దుగ్గిరాలలో వితంతువుకు పింఛను అందిస్తున్న టీడీపీ నాయకులు గూడూరు వెంకట్రావు, నరసింహారావు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు

దుగ్గిరాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక పింఛన్ల పంపిణీలో నూతన అధ్యాయం లిఖించింది. ఇప్పటికే ఒకటో తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్లు అందించే పింఛన్‌దారుల్లో ఆనందాన్ని నింపారు. ఇదిలా ఉండగా వివిధ కారణాలతో భర్తను కోల్పో యిన మహిళలకు తక్షణమే పింఛన్ మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు నెలలో పింఛన్లు అందుకుని ఆకస్మికంగా మృతి చెందిన 11మంది భార్య లకు పింఛన్లను 31వతేదీ ఉదయమే వారి ఇళ్లకు వెళ్లి అందించారు. గతంలో పింఛన్ మంజూరు కావాలంటే అంతకు ఏళ్ల తరబడి వేచియుండాల్సి వచ్చేది. ప్రధానంగా ఇదివర లో పింఛన్ అందుకునే భర్త మృతి చెందిన భార్యకు పింఛన్ మంజూరు చేయాలన్నా కనీసం ఏడాది కాలం పట్టేది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంతో పింఛన్ వస్తేనే గడవని అనేక పేద కుటుంబాలకు ఎంతో ధైర్యాన్నిచ్చేలా, భర్త మృతి చెందాక మరుసటి నెల ఒకటో తేదీనే పింఛన్ భార్యపేరున మార్చడం ఆవెంటనే సచివాలయ సిబ్బంది సహకారంతో స్థానిక నాయకుల చేతులమీదుగా పింఛన్‌లు అం దించడం చరిత్రలో నిలిచిపోయే అంశంగా చెప్పుకోవడం విశేషం. మండలంలోని పేరుక లపూడి, ఈమని, కేఅగ్‌కొండూరు, దుగ్గిరాల తదితర గ్రామాలకు చెందిన 11మందికి కొత్త పింఛన్ల ను అందించారు. దుగ్గిరాల గ్రా మంలో కొత్తగా వచ్చిన వితంతు పింఛన్ల పంపిణీలో స్థానిక నాయ కులు గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, దేవర పల్లి చంటి, నక్కా చిరంజీవి, శంకర్‌నాయక్, ఎంపీడీవో అడిగొ ప్పుల శ్రీనివాసరావు, పంచాయతీ ఈఓ వివేకానంద, తదితరులు పాల్గొనగా చిలువూరులో పింఛన్‌ల పంపిణీలో ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ పాల్గొనగా వివిధ గ్రా మాల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లతోపాటు, స్థా నిక నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొ న్నారు. తొలిరోజున మండలంలో 9184 మం దికి 8791 మందికి పింఛన్‌లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.





బాలికపై మేనమామ అత్యాచారం

- గర్భవతిగా వైద్యుల ధ్రువీకరణ
- నిందితుడు కూడా మైనరే..

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 14 ఏళ్ళ బాలికపై ఆమె మేనమామ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక 7వ తరగతి వరకు చదివి మానేసింది. బాలికకు కడుపునొప్పిగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించగా బాలిక నెలన్నర గర్భవతి అని తేలింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరుకి చెందిన 14 సంవత్సరాల బాలికను ఆమె సొంత మేనమామ (మైనర్) ప్రేమ పేరుతో నమ్మించి, శారీరకంగా కలిసినట్లు, బాలిక నాలుగు రోజుల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ ఉండగా, జీజీహెచ్‌లో పరీక్ష చేయించుకోగా సదరు బాలిక ప్రస్తుతం 7 వారాల గర్భవతి అని వైద్యులు నిర్ధారించారు. బాలిక ఇచ్చిన స్టేట్‌మెంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అరండల్‌పేట సీఐ వీరాస్వామి తెలిపారు.

వంద పడకల ఆసుపత్రి స్థల పరిశీలన

మంగళగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని చినకాకాని గ్రామంలోని యార్లగడ్డ వెంకన్న చౌదరి అంకా లజీ వింగ్ అండ్ రీసెర్చ్ సెంటరు (కేన్సర్ ఆసుపత్రి) ఆవరణలోకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేన్సర్ ఆసు పత్రి ఆవరణలో నూతనంగా నిర్మించబోతున్న వంద పడకల సమగ్ర ఆసుపత్రి స్థలం, ప్లాన్‌ను ఏపీ మెడి కల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడీసీ అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ ఐడీసీ ఎండీ డాక్టర్ ఏ సిరి, వివిధ విభాగాధిప తులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు





నో హెల్మెట్.. నో ఎంట్రీ ...


ప్రకాశం బ్యారేజిపై హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను నిలిపివేసిన పోలీసులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ లేనిదే ప్రకాశం బ్యారేజి మీదకు అనుమతించేది లేదని పోలీసులు ద్విచక్రవాహన చోదకులకు అల్టిమేటం జారీ చేశారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నట్టు ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ తెలిపారు. గుంటూ రు వైపు నుంచి విజయవాడకు హెల్మెట్ ధరించకుండా వెళుతున్న వాహన చోదకులను మంగళవారం ప్రకాశం బ్యారేజి వద్ద నిలుపుదల చేసి వెనక్కు పంపించారు.

విజయ పికిల్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

తాడేపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం చిర్రావూరుకు చెందిన విజయ పికిల్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్క రించినట్టు విజయ పికిల్స్ ప్రతినిధులు తెలి పారు. ఆలయ ఈవో దాసరి రామవరప్రసాదరావు, డిప్యూటి కమిషనర్ చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, విజయ పికిల్స్ అధి నేత కాటూరి రాము దంపతులు తదితరులు పాల్గొన్నారు.





తుళ్లూరులో టీడీపీ సభ్యత్వ నమోదు


తుళ్లూరులో టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్న నాయకులు

తుళ్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తుళ్లూరులో టీడీపీ సభ్యత్వ నమోదు మంగళవారం జోరుగా సాగింది. టీడీపీ నేతలు లైబ్రరీ సెంటర్లో షామియానా వేసి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వ హించి నమోదు చేశారు. ఒక్క తుళ్లూరులోనే ఇప్పటి వరకు 4వేల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్టు నియోజకవర్గ టీడీపీ ఆర్డీ ఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చందు తెలిపారు. రాష్ట్రంలోనే రాజధాని అమరావతిలో టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డు సృష్టించ నుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు జమ్ముల అని ల్‌కుమార్, బండ్ల పట్టయ్య హరికిరణ్, కొమ్మినేని రఘు, జెట్టి రమేష్, గడ్డం వెంకటేశ్వరావు, పెరికెల సునిల్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సుమారు 40 నుంచి 45సంవత్సరాలు కలిగిన ఊరు, పేరు, చిరు నామా తెలియని మగ వ్యక్తి 31న రాత్రి సుమారు 8:30 సమయంలో హిందూ కాలేజీ ఎదురు గల ఆర్మీ క్యాంటీన్ ముందుగల రోడ్డుపై నోటి నుంచి ముక్కు నుంచి నురుగుతో చనిపోయి ఉన్నాడు. రోడ్డుపై పడి ఉండగా, అక్కడ వారు కొత్తపేట పోలీసుల కు సమాచారం తెలుపగా కొత్తపేట ఏ.ఎస్ఐ అజీజ్ రెహ్మాన్ ఘటనా స్థలానికి వెళ్లి మృతుడి ఆచూకీ గురించి చుట్టుపక్కల వారిని విచారించినా మృతుడి ఆచూకీ లభించలేదు. దీంతో మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీలో భద్ర పరిచారు. అతడి ఆచూకీ తెలిసినచో కొత్తపేట స్టేషన్‌కు ల్యాండ్ లైన్ నెంబర్ 08632 221815కు గానీ, సీఐ వీరయ్య చౌదరికి 8688831320లో గానీ తెలియజేయాలని పోలీసులు కోరారు.

● మంగళగిరి సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఓ వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం రూరల్ మండలపరిధిలోని మల్లవరం, తోక వారిపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు ముందే పెన్షన్ల పంపిణీ చేయడం చంద్రబాబు పనితీరుకు నిదర్శనమని అన్నారు. త్వరలోనే అర్హులైన వారికి రేషన్ కార్డుల అందజేసే కార్యక్రమాన్ని తీసుకొచ్చామని దీనిని సద్వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, ఇమ్మడి మల్లికార్జునరావు, గంధం సురేష్, నువ్వుల చౌదరి, పంచుమర్తి శేషు, ఆలా శివ తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లను పంపిణీ చేస్తున్న బూర్ల రామాంజనేయులు, కూటమి నాయకులు

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

స్థానిక విద్యానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 42 మంది లబ్ధిదారులకు కోటి రూపాయలుకు పైగా చెక్కులను అందజేశామని అన్నారు. ముఖ్యంగా ఈ మధ్యనే నియోజకవర్గానికి చెందిన కర్నాటి సైదారావు అనే వ్యక్తి బ్లాక్ ఫంగస్ బారిన పడి మృతి చెందారని, ఆ కుటుంబ పరిస్థితిని గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.12 లక్షల సాయాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు.

కార్మికులకు లోకేశ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి


రిలే దీక్షల్లో పాల్గొన్న ఏసీసీ కార్మికులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఏసీసీ కార్మికులకు మంత్రి నారాలోకేశ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవా లని సీఐటీయూ తాడే పల్లి డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికుల రిలే దీక్షలను దుర్గారావు ప్రారంభించి ప్రసంగిస్తూ పండుగపూట కూడా ఏసీసీ కార్మికుల కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏసీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన లోకేశ్ తన మాట నిలబెట్టుకోవాలన్నారు. 31 సంవత్సరాలుగా ఏసీసీ కార్మికులు తమకు రావలసిన నష్టపరిహారం కోసం న్యాయపోరాటం చేస్తున్నా రని చెప్పారు. ఈ దీక్షల్లో రమాదేవి, శారమ్మ, స్వామ్రాజ్యం, ఇమాంబి, శారద తదితరులు కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ నేత కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా సన్నిధిలో మంత్రి సుభాష్


మంత్రి సుభాష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న పాతూరి నాగభూషణం

మంగళగిరి సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీసత్య షిరిడీ సాయిబాబా మందిరాన్ని దర్శించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రి సుభాష్‌కు స్వాగతం పలికారు. మంత్రి సుభాష్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలను సందర్శించి గోమాతలకు ఆహారం అందజేశారు. మంత్రి సుభాష్‌కు సాయిబాబా చిత్రపటంతో కూడిన జ్ఞాపికను నాగభూషణం బహూకరించారు. కార్యక్రమంలో అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, యేళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ మండల ప్రెసిడెంట్‌గా కొండపల్లి సుదర్శనరాజు


కొండపల్లి సుదర్శనరాజు

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్‌గా పని చేస్తున్న కొండపల్లి సుదర్శన రాజును ఏపీజీఈఏ ఫిరంగిపురం మండల ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జిల్లాల కమిటీ అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుదర్శనరాజు తనను ప్రెసిడెంట్‌గా నియమించడానికి సహకరించిన ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


ఫిరంగిపురం మండలం గొల్లపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ జే ప్రసాదరావు

వట్టిచెరుకూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఏర్పడిన అవాంతరాలు, దీర్ఘకాలికంగా పరిష్కారం గానీ భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్యఉద్దేశం అని మండల డిప్యూటీ తహసీల్దార్ దరియావలి అన్నారు. రెవెన్యూ సదస్సులో ఉపసర్పంచ్ యడ్లపల్లి సత్యనారాయణ, మండల సర్వేయర్, దేవదాయ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

రేపూడి, గొల్లపాలెంలో ..

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపాలెం, రేపూడి పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో 14 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ జే ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ జేఏ కే భాస్కర్‌బాబు, మండల సర్వేయర్ జీ వెంకటేశ్వర్లు, ఆర్ఐ షేక్ అబ్దుల్ రెహ్మాన్, పీ నరేష్ తది తరులు పాల్గొన్నారు.

పెదపాలెంలో..

దుగ్గిరాల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పెదపాలెంలో గ్రామరెవెన్యూ సదస్సును మంగళవారం నిర్వహించారు. భూ రీసర్వే సమస్యలపై, మండల గ్రామాల్లో ఈనెల 6వ తేదీన ప్రారంభమైన గ్రామరెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. మండలంలో ఇప్పటి వరకూ జరి గిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 17 అర్జీలు అందా యని తహసీల్దార్ ఐ సునీత తెలిపారు. భూమి అడంగల్, పాస్ పుస్తకాల్లో నమోదుకు సంబంధించి మా ర్పులు, చేర్పులకు సంబంధించి, అర్జీల స్వీకరించి త్వరగా పరిష్కారానికి ఆన్‌లైన్ చేసి ఉన్నతాధి కారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఆర్ఐ త్రివేణి, వీఆర్వో పాల్గొన్నారు.


దుగ్గిరాల మండలం పెదపాలెం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ సునీత, ఆర్ఐ తదితరులు

గార్లపాడులో..

కాకుమాను, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని గార్లపాడులో మంగళవారం రెవెన్యూ గ్రామసభ జరిగింది. భూమి కొలతలకు 11 అర్జీలు, భూమి రికార్డులో నమోదు కోసం 6 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటస్వామి వివరించారు. ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా 187 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రెవెన్యూ, దేవదాయశాఖ, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


కాకుమాను మండలం గార్లపాడు రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ వెంకటస్వామి, అధికారులు

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరు వినియోగించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, రాజధాని నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుకున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

వట్టిచెరుకూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల ప్రజలకు మండల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని, ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల అభివృద్ధి అధికారి రమేష్‌బాబు, సూపరింటెండెంట్ హేమంత్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ దరియావలి, సీఐ రమానాయక్, ఎస్ఐ సుబ్బారావు, కాంత్రపాడు పీహెచ్‌సీ వైద్యాధికారులు వెంకటేశ్వరరావు, సుచిత, వట్టిచెరుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మెర్సి, ఏవో లక్ష్మిలు వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి


తాడికొండలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో సమతావాణి

తాడి కొండ, డిసెంబరు 31: జనవరి నెలకు సంబంధించిన సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా మండలంలో 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో సమతా వాణి అన్నారు. జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన పింఛన్లు డిసెంబరు 31వ తేదీన ఉదయం నుంచే సచివాలయ, అంగన్‌వాడీ టీచర్లు, సెక్రటరీలు, ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు పంపిణీ చేశారు. మండలపరిధిలో 10,214 పింఛన్లు ఉండగా 9618 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మొదటి రోజు తీసుకోని వారికి రెండో రోజు పంపిణీ చేస్తామని తెలిపారు.

● **వట్టిచెరుకూరు** : మండలంలోని వివిధ రకాల పింఛన్ నగదు నూరుశాతం పూర్తయినట్టు ఎంపీడీవో రమేష్‌బాబు వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి 10 గంటలలోపే 85శాతం వరకు పూర్తి చేశారని ఆయన తెలిపారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మంగళగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం సాయంత్రం పూలమార్కెట్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్య దర్శి వీసం జవహర్‌లాల్, సీఐటీయూ నేతలు జేవీ రాఘవులు, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, పీ గిరిజ, పీ బాలకృష్ణ, జానీ బాషా, శ్రీనివాసరావు, రామచంద్రరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీవైష్ణవ మహా దివ్యక్షేత్రంలో నిత్య కల్యాణం


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ప్రతినిధులు

తాడే పల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం పెనుమాకలోని శ్రీవైష్ణవ మహాదివ్య క్షేత్రంలో నిత్య కల్యాణానికి ఏర్పాట్లు చే స్తున్నట్టు క్షేత్ర నిర్వాహకులు విలేకరులకు తెలిపారు. బుధవారం నుంచి నిత్యసేవలు ప్రా రంభిస్తామని తెలిపారు. గత ఏప్రిల్ 23వ తేదీ నుంచి సంవత్సరం పాటు అఖండ హనుమాన్ చాలీసా ప్రారంభించామని ఇప్పటివరకు 253వ రోజు కు చేరుకుందని చెప్పారు. యాగశాలలో ప్రతి రోజూ శ్రీరామరక్ష యజ్ఞం చేస్తూ ఉదయం సుందరకాండ పారాయణం నిర్వహిస్తూ 108 రోజులపాటు శ్రీరామ కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. ఆఖరి రోజు లక్షమంది భక్తుల తో కల్యాణం ముగిస్తామని చెప్పారు. భక్తులు ఈ సేవలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసా దాలు స్వీకరించాలని కోరారు. కాగా హైకోర్టులో కేసుపై స్పందిస్తూ కొందరు కావాలనే హైకోర్టులో కేసు వేశారని మా దేవస్థానానికి అన్ని అనుమతులు ఉన్నాయని, నిజానిజాలు కోర్టు నిర్ధారిస్తుందని కోర్టు ఆదేశాల మేరకు అన్ని ఆధారాలు చూపిస్తామని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. సమావేశంలో అధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు, దూపగుంట్ల శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరావు గుప్తా, మాజేటి వెంకట దుర్గాప్రసాద్, కే మురళీ కృష్ణ, మామిడి వెంకట కృష్ణారావు, వరప్రసాద్ పాల్గొన్నారు.



ప్రత్తిపాడు నియోజకవర్గం యనమదల గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటీన్నియల్, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి, అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాట్స్ మాజీ అధ్యక్షుడు మంచికలపూడి శ్రీనివాసబాబు, రోటరీ క్లబ్ గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **(గుంటూరు)**

అమిత్‌షా రాజీనామా చేయాలి : సీపీఎం

పెదనందిపాడు, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వామపక్ష పార్టీలు చేపట్టిన నిరసన కార్యక్రమం పెదనందిపాడులో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం సీపీఎం మండల అధ్యక్షుడు దొప్పలపూడి రమేష్‌బాబు కేంద్ర ప్రభుత్వానికి, హోంమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొత్త వెంకట శివరావు, జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, దేవరకొండ శ్రీనివాసరావు, భువనేశ్వరి, సుధీర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

పశ్చిమ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చి మ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కుల సాగునీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి రేపల్లె కాల్వకు 136 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 139, నిజాంపట్నంకాల్వకు 68, కొమ్మమూరుకాల్వకు 813 క్యూసెక్కులనీరు, విడుదల చేస్తున్నారు.

సాయిబాబా సన్నిధిలో మంత్రి సుభాష్



మంత్రి సుభాష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న పాతూరి నాగభూషణం

మంగళగిరి సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీసత్య షిరిడీ సాయిబాబా మందిరాన్ని దర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రి సుభాష్‌కు స్వాగతం పలికారు. మంత్రి సుభాష్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలను సందర్శించి గోమాతలకు ఆహారం అందజేశారు. మంత్రి సుభాష్‌కు సాయిబాబా చిత్రపటంతో కూడిన జ్ఞాపికను నాగభూషణం బహూకరించారు. కార్యక్రమంలో అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, యేళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ మండల ప్రెసిడెంట్‌గా కొండపల్లి సుదర్శనరాజు



కొండపల్లి సుదర్శనరాజు

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్‌గా పని చేస్తున్న కొండపల్లి సుదర్శన రాజును ఏపీజీఈఏ ఫిరంగిపురం మండల ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జిల్లాల కమిటీ అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుదర్శనరాజు తనను ప్రెసిడెంట్‌గా నియమించడానికి సహకరించిన ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా వెలగా



వెలగా గంగాధర్ (ఫైల్‌ఫొటో)

పెదనందిపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వరగానికి చెందిన వెలగా గంగాధర్‌రావు బీజేపీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి టీవీఎస్ కృష్ణారెడ్డి చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

జగన్ దుర్మార్గాల నుంచి రాష్ట్రం గట్టెక్కుతోంది

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్
- ఒక్కరోజు ముందే పింఛన్ల పంపిణీ

మేడికొండూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ చెప్పారు. పింఛను పంపిణీ సందర్భంగా మేడికొండూరు మండలంలోని పేరేచర్ల వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని, ఆ భారం ఇప్పుడు భరించాల్సి వస్తుందని చెప్పారు. నూతన సంవత్సరంలో పింఛనుదారుల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో ఒక రోజు ముందే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛను అందించారని తెలిపారు. ఇప్పటికే దీపం పథకం అమలు చేశారని, మరి కొద్ది రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమవుతుందని చెప్పారు. మేడికొండూరు మండలంలో 7వేల 873 మంది లబ్ధిదారులకు 3కోట్ల 33లక్షలు అందిస్తామని, అందులో 31 తేదీనే 90శాతం పింఛను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, ఫిరంగిపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు, పేరేచర్ల సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్, జనసేన మండల అధ్యక్షుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



పేరేచర్లలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణకుమార్

పథకాల ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల ద్వారా పేదల కళ్లల్లో వెలుగులు కన్పిస్తున్నాయని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఫిరంగిపురంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఆయన మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. మండలంలో 95 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో 65 లక్షల పింఛన్లను కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు నుంచి రూ.15వేలు ఇస్తారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీల్లో దీపావళికి దీపం పథకం, త్వరలోనే మహిళ లకు ఉచిత బస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. జగన్ తప్పిదాలను సరి చేయటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం సెంటు పట్టాల పేరుతో పేదలను అనేక కష్టనష్టాలకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల కోసం ఎక్కువగా సాయం చేయటం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వను న్నామన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక ఇబ్బం దులను సరి చేస్తూ మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. జనవరి 1న అధికారులు, ప్రజలు ఆనందోత్సవాలు చేసుకుంటారని, కనుకనే సీఎం చంద్రబాబు డిసెంబరు 31వ తేదీనే పింఛన్లు అందించామన్నారు. పండుగైనా, ఆదివారం వచ్చినా పంపిణీ కార్యక్రమాన్ని ముందు రోజే చేయించాలని సీఎం తెలిపారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుందనటంలో సందేహం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, కటికల అప్పారావు, కే రామ కోటేశ్వరరావు, ఆరే పున్నారెడ్డి, రామిరెడ్డి, పీ హృదయ రాజు, కోటా శేషారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



ఫిరంగిపురం మండలం గొల్లపాలెం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ జే ప్రసాదరావు

వట్టిచెరుకూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో ఏర్పడిన అవాంతరాలు, దీర్ఘకాలికంగా పరిష్కారం గానీ భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్యఉద్దేశం అని మండల డిప్యూటీ తహసీల్దార్ దరియావలి అన్నారు. రెవెన్యూ సదస్సులో ఉపసర్పంచ్ యడ్లపల్లి సత్యనారాయణ, మండల సర్వేయర్, దేవదాయ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

రేపూడి, గొల్లపాలెంలలో ..

ఫిరంగిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపాలెం, రేపూడి పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో 14 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ జే ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ జేఏ కే భాస్కర్‌బాబు, మండల సర్వేయర్ జీ వెంకటేశ్వర్లు, ఆర్ఐ షేక్ అబ్దుల్ రెహ్మాన్, పీ నరేష్ తది తరులు పాల్గొన్నారు.

పెదపాలెంలో..

దుగ్గిరాల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పెదపాలెంలో గ్రామరెవెన్యూ సదస్సును మంగళవారం నిర్వహించారు. భూ రీసర్వే సమస్యలపై, మండల గ్రామాల్లో ఈనెల 6వ తేదీన ప్రారంభమైన గ్రామరెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. మండలంలో ఇప్పటి వరకూ జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 17 అర్జీలు అందా యని తహసీల్దార్ ఐ సునీత తెలిపారు. భూమి అడంగల్, పాస్ పుస్తకాల్లో నమోదుకు సంబంధించి మా ర్పులు, చేర్పులకు సంబంధించి, అర్జీల స్వీకరించి త్వరగా పరిష్కారానికి ఆన్‌లైన్ చేసి ఉన్నతాధి కారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఆర్ఐ త్రివేణి, వీఆర్వో పాల్గొన్నారు.



దుగ్గిరాల మండలం పెదపాలెం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ సునీత, ఆర్ఐ తదితరులు

గార్లపాడులో..

కాకుమాను, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని గార్లపాడులో మంగళవారం రెవెన్యూ గ్రామసభ జరిగింది. భూమి కొలతలకు 11 అర్జీలు, భూమి రికార్డులో నమోదు కోసం 6 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటస్వామి వివరించారు. ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా 187 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రెవెన్యూ, దేవదాయశాఖ, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కాకుమాను మండలం గార్లపాడు రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ వెంకటస్వామి, అధికారులు

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరు వినియోగించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, రాజధాని నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుకున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

వట్టిచెరుకూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల ప్రజలకు మండల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని, ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల అభివృద్ధి అధికారి రమేష్‌బాబు, సూపరింటెండెంట్ హేమంత్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ దరియావలి, సీఐ రమానాయక్, ఎస్ఐ సుబ్బారావు, కాంట్రపాడు పీహెచ్‌సీ వైద్యాధికారులు వెంకటేశ్వరరావు, సుచిత, వట్టిచెరుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మెర్సీ, ఏవో లక్ష్మిలు వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



తాడికొండలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో సమతావాణి

తాడికొండ, డిసెంబరు 31: జనవరి నెలకు సంబంధించిన సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా మండలంలో 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో సమతా వాణి అన్నారు. జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన పింఛన్లు డిసెంబరు 31వ తేదీన ఉదయం నుంచే సచివాలయ, అంగన్‌వాడీ టీచర్లు, సెక్రటరీలు, ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు పంపిణీ చేశారు. మండలపరిధిలో 10,214 పింఛన్లు ఉండగా 9618 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మొదటి రోజు తీసుకోని వారికి రెండో రోజు పంపిణీ చేస్తామని తెలిపారు.

● **వట్టిచెరుకూరు** : మండలంలోని వివిధ రకాల పింఛన్ నగదు నూరుశాతం పూర్తయినట్లు ఎంపీడీవో రమేష్‌బాబు వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి 10 గంటలలోపే 85శాతం వరకు పూర్తి చేశారని ఆయన తెలిపారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మంగళగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం సాయంత్రం పూలమార్కెట్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్య దర్శి వీసం జవహర్‌లాల్, సీఐటీయూ నేతలు జేవీ రాఘవులు, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, పీ గిరిజ, పీ బాలకృష్ణ, జానీ బాషా, శ్రీనివాసరావు, రామచంద్రరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మంగళగిరి సిటీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఓ వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు సుమారు 55 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని, మృతుడిని గుర్తించిన వారు మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం రూరల్ మండలపరిధి లోని మల్లవరం, తోక వారిపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు ముందే పెన్షన్ల పంపిణీ చేయడం చంద్రబాబు పనితీరుకు నిదర్శనమని అన్నారు. త్వరలోనే అర్హులైన వారికి రేషన్ కార్డుల అందజేసే కార్యక్రమాన్ని తీసుకొచ్చామని దీనిని సద్వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, ఇమ్మడి మల్లికార్జునరావు, గంధం సురేష్, నువ్వుల చౌదరి, పంచుమర్తి శేషు, ఆలా శివ తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న బూర్ల రామాంజనేయులు, కూటమి నాయకులు

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

స్థానిక విద్యానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 42 మంది లబ్ధిదారులకు కోటి రూపాయలుకు పైగా చెక్కులను అందజేశామని అన్నారు. ముఖ్యంగా ఈ మధ్యనే నియోజకవర్గానికి చెందిన కర్నాటి సైదారావు అనే వ్యక్తి బ్లాక్ ఫంగస్ భారిన పడి మృతి చెందారని, ఆ కుటుంబ పరిస్థితిని గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.12 లక్షల సాయాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు.

సామాజిక పింఛన్ల పంపిణీలో నూతన అధ్యాయం

దుగ్గిరాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక పింఛన్ల పంపిణీలో నూతన అధ్యా యం లిఖించింది. ఇప్పటికే ఒకటో తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్లు అందించే పింఛన్‌దారుల్లో ఆనందాన్ని నింపారు. ఇదిలా ఉండగా వివిధ కారణాలతో భర్తను కోల్పోయిన మహిళలకు తక్షణమే పింఛన్ మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు నెలలో పింఛన్లు అందుకుని ఆకస్మికంగా మృతి చెందిన 11మంది భార్యలకు పింఛన్లను 31వతేదీ ఉదయమే వారి ఇళ్లకు వెళ్లి అందించారు. గతంలో పింఛన్ మంజూరు కావాలంటే అంతకు ఏళ్ల తరబడి వేచియుండాల్సి వచ్చేది. ప్రధానంగా ఇదివరలో పింఛన్ అందుకునే భర్త మృతి చెందిన భార్యకు పింఛన్ మంజూరు చేయాలన్నా కనీసం ఏడాది కాలం పట్టేది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంతో పింఛన్ వస్తేనే గడవని అనేక పేద కుటుంబాలకు ఎంతో ధైర్యాన్నిచ్చేలా, భర్త మృతి చెందాక మరుసటి నెల ఒకటో తేదీనే పింఛన్ భార్యపేరున మార్చడం ఆవెంటనే సచివాలయ సిబ్బంది సహకారంతో స్థానిక నాయకుల చేతులమీదుగా పింఛన్‌లు అందించడం చరిత్రలో నిలిచిపోయే అంశంగా చెప్పుకోవడం విశేషం. మండలంలోని పేరుకలపూడి, ఈమని, కేఆర్‌కొండూరు, దుగ్గిరాల తదితర గ్రామాలకు చెందిన 11మందికి కొత్త పింఛన్లను అందించారు. దుగ్గిరాల గ్రామంలో కొత్తగా వచ్చిన వితంతు పింఛన్ల పంపిణీలో స్థానిక నాయకులు గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి చంటి, నక్కా చిరంజీవి, శంకర్‌నాయక్, ఎంపీడీవో అడిగొప్పుల శ్రీనివాసరావు, పంచాయతీ ఈఓ వివేకానంద, తదితరులు పాల్గొనగా చిలువూరులో పింఛన్‌ల పంపిణీలో ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ పాల్గొనగా వివిధ గ్రామాల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లతోపాటు, స్థానిక నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలిరోజున మండలంలో 9184 మందికి 8791 మందికి పింఛన్‌లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.



దుగ్గిరాలలో వితంతువుకు పింఛను అందిస్తున్న టీడీపీ నాయకులు గూడూరు వెంకట్రావు, నరసింహరావు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు

తుళ్లూరులో టీడీపీ సభ్యత్వ నమోదు



తుళ్లూరులో టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్న నాయకులు

తుళ్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తుళ్లూరులో టీడీపీ సభ్యత్వ నమోదు మంగళవారం జోరుగా సాగింది. టీడీపీ నేతలు లైబ్రరీ సెంటర్లో షామియానా వేసి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి నమోదు చేశారు. ఒక్క తుళ్లూరులోనే ఇప్పటి వరకు 4వేల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఆర్డీఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చందు తెలిపారు. రాష్ట్రంలోనే రాజధాని అమరావతిలో టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డు సృష్టించనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు జమ్ముల అనిల్‌కుమార్, బండ్ల పట్టయ్య హరికిరణ్, కొమ్మినేని రఘు, జెట్టి రమేష్, గడ్డం వెంకటేశ్వరావు, పెరికెల సునిల్ పాల్గొన్నారు.

కార్మికులకు లోకేశ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31 (ఆంధ్ర జ్యోతి): ఎన్నికల సందర్భంగా ఏసీసీ కార్మికులకు మంత్రి నారాలోకేశ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవా లని సీఐటీయూ తాడే పల్లి డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. మంగళవారం బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికుల రిలే దీక్షలను దుర్గారావు ప్రారంభించి ప్రసంగిస్తూ పండుగపూట కూడా ఏసీసీ కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏసీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన లోకేశ్ తన మాట నిలబెట్టుకోవాలన్నారు. 31 సంవత్సరాలుగా ఏసీసీ కార్మి కులు తమకు రావలసిన నష్టపరిహారం కోసం న్యాయపోరాటం చేస్తున్నా రని చెప్పారు. ఈ దీక్షల్లో రమాదేవి, శారమ్మ, సామ్రాజ్యం, ఇమాంబి, శారద తదితరులు కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ నేత కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ, ఎమ్మెల నరసింహారావు, సూర్య ప్రకాష్, ఆశీ ర్వాదం, బాషా, సుబ్బారావు, కృష్ణ, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షల్లో పాల్గొన్న ఏసీసీ కార్మికులు

నేటి నుంచి శ్రీవైష్ణవ మహా దివ్యక్షేత్రంలో నిత్య కల్యాణం


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ప్రతినిధులు

తాడేపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం పెనుమాకలోని శ్రీవైష్ణవ మహాదివ్య క్షేత్రంలో నిత్య కల్యాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు క్షేత్ర నిర్వాహకులు విలేకరులకు తెలిపారు. బుధవారం నుంచి నిత్యసేవలు ప్రారంభిస్తామని తెలిపారు. గత ఏప్రిల్ 23వ తేదీ నుంచి సంవత్సరం పాటు అఖండ హనుమాన్ చాలీసా ప్రారంభించామని ఇప్పటివరకు 253వ రోజు కు చేరుకుందని చెప్పారు. యాగశాలలో ప్రతి రోజూ శ్రీరామరక్ష యజ్ఞం చేస్తూ ఉదయం సుందరకాండ పారాయణం నిర్వహిస్తూ 108 రోజులపాటు శ్రీరామ కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. ఆఖరి రోజు లక్షమంది భక్తుల తో కల్యాణం ముగిస్తామని చెప్పారు. భక్తులు ఈ సేవలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసా దాలు స్వీకరించాలని కోరారు.

కాగా హైకోర్టులో కేసుపై స్పందిస్తూ కొందరు కావాలనే హైకోర్టులో కేసు వేశారని మా దేవస్థానానికి అన్ని అనుమతులు ఉన్నాయని, నిజానిజాలు కోర్టు నిర్ధారిస్తుందని కోర్టు ఆదేశాల మేరకు అన్ని ఆధారాలు చూపిస్తామని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. ఈ సమావేశంలో అధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు, దూపగుంట్ల శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు గుప్తా, మాజేటి వెంకట దుర్గాప్రసాద్, కే మురళీకృష్ణ, మామిడి వెంకట కృష్ణారావు, వరప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మనోవికాసానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం


విద్యార్థిని శాశ్వితకు బహుమతి అందజేస్తున్న ఎంఈవోలు కెన్నడీ, భాస్కరరావు

కాకుమాను, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల మనోవికాసానికి, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారులు కెన్నడీ, కేవీ భాస్కరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన చిత్రాలు ఎంతగానో ఆహూతులను ఆకర్షించాయి. పుసులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న అడుసుమల్లి రవికుమార్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.వ్యక్తిగత నమూనాను ప్రదర్శించిన శాశ్విత ప్రథమ స్థానంలో నిలిచింది. గ్రూప్ ఎగ్జిబిట్‌లో జెస్సిక, సుజాతలు ఎన్నికయినట్లు ఎంఈవోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గరికపాడు, రేటూరు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల(బాలికల), కొండపాటూరు, తదితర పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రత్తిపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్, బుక్ ఫెయిర్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రత్తిపాడు ఎం ఈవో రమాదేవి ప్రారంభించారు. విద్యార్థులు వారి ప్రతిభకు పదును పెడుతూ చేసిన వివిధ రకాల ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మండల స్థాయిలో నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు వారు తయారు చేసిన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, అవి పనిచేసే తీరును అందరికీ వివరించారు. అంతేగాకుండా మానవ శరీరంలోని అవయవాలను, సైన్స్ బొమ్మలను ముగ్గుల రూపంలో వివిధ రకాల రంగులతో తీర్చిదిద్దారు. ఈ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి : సీపీఎం


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

పెదనందిపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వామపక్ష పార్టీలు చేపట్టిన నిరసన కార్యక్రమం పెదనందిపాడులో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం సీపీఎం మండల అధ్యక్షుడు దొప్పలపూడి రమేష్‌బాబు కేంద్ర ప్రభుత్వానికి, హోంమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొత్త వెంకట శివరావు, జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, దేవరకొండ శ్రీనివాసరావు, భువనేశ్వరి, సుధీర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

నో హెల్మెట్.. నో ఎంట్రీ ...


ప్రకాశం బ్యారేజిపై హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను నిలిపివేసిన పోలీసులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ లేనిదే ప్రకాశం బ్యారేజి మీదకు అనుమతించేది లేదని పోలీసులు ద్విచక్రవాహన చోదకులకు అల్టిమేటం జారీ చేశారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ తెలిపారు. గుంటూరు వైపు నుంచి విజయవాడకు హెల్మెట్ ధరించకుండా వెళుతున్న వాహన చోదకులను మంగళవారం ప్రకాశం బ్యారేజి వద్ద నిలుపుదల చేసి వెనక్కు పంపించారు. ద్విచక్ర వాహనం నడిపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలతో పాటు జరిమానా విధిస్తామని ఎస్ఐ తెలిపారు.



ప్రత్తిపాడు నియోజకవర్గం యనమదల గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటీన్నియల్, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి, అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాట్స్ మాజీ అధ్యక్షుడు మంచికలపూడి శ్రీనివాసబాబు, రోటరీ క్లబ్ గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **(గుంటూరు)**

సజావుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ


మంగళగిరిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు, నేతలు

మంగళగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మంగళవారం సజావుగా సాగింది. అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నేతలు తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. ఎంటీఎంసీ కమిషనరు అలీం బాషా, అడిషనల్ కమిషనరు కే శకుంతల, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎం ఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ ధర్మ కర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొని పర్యవేక్షించారు.

విజయ పికిల్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


విజయ పికిల్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నకాటూరి రాము తదితరులు

తాడేపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం చిర్రావూరుకు చెందిన విజయ పికిల్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించినట్టు విజయ పికిల్స్ ప్రతినిధులు తెలిపారు. ఆలయ ఈవో దాసరి రామవరప్రసాదరావు, డిప్యూటి కమిషనర్ చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరిం టెండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, విజయ పికిల్స్ అధినేత కాటూరి రాము దంపతులు తాజ్‌కుమారి, ఖాదర్ బాబు, యార్లగడ్డ అశోక్, ప్రసాద్, శాంతి, కోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి స్థల పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని చినకాకాని గ్రామంలోని యార్లగడ్డ వెంకన్న చౌదరి అంకాలజీ వింగ్ అండ్ రీసెర్చ్ సెంటరు (కేన్సర్ ఆసుపత్రి) ఆవరణలోకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేన్సర్ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించబోతున్న వంద పడకల సమగ్ర ఆసుపత్రి స్థలం, ప్లాన్‌ను ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ ఐడీసీ ఎండీ డాక్టర్ ఏ సిరి, వివిధ విభాగాధిపతులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బాలికపై మేనమామ అత్యాచారం

● గర్భవతిగా వైద్యుల ధ్రువీకరణ

● నిందితుడు కూడా మైనరే..

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 14 ఏళ్ళ బాలికపై ఆమె మేనమామ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక 7వ తరగతి వరకు చదివి మానేసింది. బాలికకు కడుపునొప్పిగా ఉండటంతో కుటుంబసభ్యులు ఇటీవల ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించగా నెలన్నర గర్భవతిగా తేలింది. వివరాల్లోకి వెళితే. 14 సంవత్సరాల బాలికను ఆమె సొంత మేనమామ(మైనర్) ప్రేమ పేరుతో నమ్మించి, శారీరకంగా కలిసినట్లు, బాలిక నాలుగు రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతూ ఉండగా, జీజీహెచ్‌లో పరీక్ష చేయించుకోగా సదరు బాలిక ప్రస్తుతం 7 వారాల గర్భవతి అని వైద్యులు నిర్ధారించారు. బాలిక ఇచ్చిన స్టేట్‌మెంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అరండల్‌పేట సీఐ వీరాస్వామి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సుమారు 40 నుంచి 45 మధ్య వయస్సుస కలిగి ఉరు, పేరు, చిరునామా తెలియని మగ వ్యక్తి 31న రాత్రి సుమారు 8:30 సమయంలో హిందూ కాలేజీ ఎదురుగల ఆర్మీ క్యాంటీన్ ముందుగల రోడ్డుపై ఉన్న పెన్ కార్నర్ ముందు నోటి నుంచి ముక్కు నుంచి నురుగుతో చనిపోయి ఉన్నాడు. రోడ్డుపై పడి ఉండగా, అక్కడ వారు కొత్తపేట పోలీసులకు సమాచారం తెలుపగా కొత్తపేట ఏ.ఎస్ఐ అజీజ్ రెహ్మాన్ ఘటనా స్థలానికి వెళ్లి మృతుడి ఆచూకీ గురించి చుట్టుపక్కల వారిని విచారించినా మృతుడి ఆచూకీ లభించలేదు. దీంతో మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీ నందు భద్ర పరిచారు. అతడి ఆచూకీ తెలిసినచో కొత్తపేట స్టేషన్‌కు ల్యాండ్ లైన్ నెంబర్ 08632 221815కు గానీ, సీఐ వీరయ్య చౌదరికి 8688831320లో గానీ తెలియజేయాలని పోలీసులు కోరారు.

మేజరు కాలువలో పూడికతీత

- పరుగులు పెడుతున్న సాగునీరు
- 11 కిలో మీటర్లు.. రెండు గ్రామాల రైతులకు ప్రభుత్వ నిధులతో కాలువకు మోక్షం



కోవెలమూడి మేజరులో పొక్లెయినర్‌తో పూడికతీత పనులు

వట్టిచెరుకూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లేమల్లె పాడు, కోవెలమూడి, ముట్లూరు గ్రామాల పరిధిలోని ఆయకట్టులో మిర్చి సాగు అధికంగా చేస్తారు. ఈ మూడు గ్రామాల ఆయకట్టుకు సాగు నీరు రూరల్ మండలం లోని బుడంపాడు ఆయకట్టులో గల గుంటూరు ఛానల్ నుంచి చేబ్రోలు మండలం, గొడవర్రు, వట్టిచెరుకూరు మండలం లేమల్లె పాడు, ముట్లూరు గ్రామాల పరిధికి 11 కిలో మీటర్లు కోవెలమూడి మేజరు కాలువగా పిలుస్తారు. ముమ్మరంగా మిర్చి సాగు చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవటం మిర్చి పైరు వడబడు తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. నెల రోజులుగా వివిధ సమయాల్లో తుఫాన్ హెచ్చరికలతో మిర్చి పైర్లు నీరు పెడితే దెబ్బతింటాయని నీరు పెట్టేందుకు రైతులు సాహసించలేదు. డిసెంబరు నెల వరకు కోవెలమూడి మేజరు కాలువలో గుర్ర పుడెక్క, జమ్ము, ఇతర జాతి గడ్డితో కాల్వ పూర్తిగా పెనవేసు కొనిపోయి అరకొర నీరు జాడ కన్పించకుండా పోతుంది. మిర్చి పంటకు నీరందకపోతే పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోవెలమూడి మేజరు ద్వారా రూరల్ మండలం బుడంపాడు, చేబ్రోలు మండలం గుండవరం, గొడవర్రు గ్రామాల వరకే అరకొరగా నీరందుతుంది. సాగునీరు కిందకు వచ్చే పరిస్థితి కన్పించక పోవడంతో గుంటూరు ఛానల్ అధికారులను లేమల్లెపాడు, ముట్లూరు గ్రామాల రైతులు మిర్చి ఎండిపోతున్న విషయాన్ని వివరించటంతో ప్రభుత్వ పరంగా కొంత మేర నిధులు సమకూరు స్తామని, కాల్వలో పూడిక తీసేందుకు ఖర్చును మీరు భరించాల్సి వస్తుందని గుంటూరు ఛానల్ అధికారులు ఉచిత సలహాలు అందజేశారు. మిర్చికి సాగు నీరందకపోతే నష్టపోతామని ఇరు గ్రామాల రైతులు చందాల రూపంలో నగదు వసూలు చేసి కాలువలో పూడిక తీయి స్తున్నారు. 11 కిలో మీటర్లు పూడిక తీయటానికి వంద నుంచి 130 గంటల వరకు పడుతుందని, అందుకు ప్రభుత్వ పరంగా గానీ, రైతుల నుంచి గానీ రూ.2.50 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు.

కొర్నెపాడు లేఅవుట్‌లో పునర్‌పరిశీలన చేయాలి

- కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొర్నెపాడు లేఅవుట్‌లో లబ్ధిదారుల పునర్‌పరిశీలన చేపట్టాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్‌లోని వీసీ హాల్లో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి గృహ నిర్మాణ, టిడ్కో, నగర పాలక సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లా డుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రాలు ఇచ్చారని చెప్పారు. కొర్నెపాడు లేఅవుట్‌లో ఇళ్లు మంజూరు చేసిన 2 వేల గృహాలను పునర్‌పరిశీలన చేయుటకు జీఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో బృందాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పునర్‌పరిశీలన అనంతరం జాబితాను రూపొందించాలని, ఆ జాబితాను టిడ్కో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల జాబితాతో చెక్ చేసి లబ్ధిదారుల అర్హతను ధ్రువీకరిం చాలన్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో కే శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈ శంకరరావు, టిడ్కో ఈఈ ప్రసాద్, జీఎంసీ అడిషనల్ కమిషనర్ ఓబులేషు తదితరులు పాల్గొన్నారు.

అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలను రద్దు చేయాలి

- సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్ లక్ష్మయ్య



విద్యుత్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంతో అదానీ చేసుకున్న అన్ని రకాల విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. స్థానిక పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్ ఎదుట మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెకీలో అదానీ అవినీతి జరిగిందని హిండన్‌బర్గ్ నివేదికపై అధికార, ప్రతి పక్షాలు మాట్లాడటం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలన్నారు. లాభాలబాటలో నడుస్తున్న డిస్కమ్‌ను ప్రైవేటీకరణ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గతంలో జమ్మూ కశ్మీర్‌లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాడే ఈ విధానాన్ని తిప్పికొట్టారన్నారు. చండీఘర్‌తో పాటుగా యూపీ తెలంగాణ, హరియాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వ్యతిరేకంగా ఉద్యోగ కార్మికులందరూ సమ్మె చేపట్టబోతున్నారని అన్నారు. నిరసనల్లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, బీ లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ముత్యాల రావు, రాంప్రభాకర్, చెన్నకేశవులు, చిష్టీ, షేక్ ఖాసింవలి, షేక్ మస్తాన్ వలీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, పాల్గొన్న సంఘ సభ్యులు

గుంటూరు (తూర్పు), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవ త్సర 2025 క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో విజయలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు హేమలత, సభ్యులు సుమిత్రదేవి, మల్లేశ్వరీ, సుధా మధు, కళ్యాణ గౌరి, సంధ్యారాణి, వెంకట రమణ, సంఘ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గళ్లా మాధవి, మొహమ్మద్ నసీర్‌లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో కొత్త సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

● గుంటూరు నగర, రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

మహిళా ప్రాంగణంలో

మెడికల్, దుస్తుల తయారీకి శిక్షణ

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డులోని మహిళా ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జనరల్ డ్యూటీ(మెడికల్ అండ్ హెల్పర్), ఫ్యాబ్రిక్ కట్టర్ (దుస్తుల తయారీ)లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేనేజర్ బీ రమాశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాబ్రిక్ కట్టర్ శిక్షణకు 8వ అర్హత ఉండి, 18 నుంచి 40 సంవత్సరాలలోపు మహిళలు అర్హులని 60రోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. అదేవిధంగా జనరల్ డ్యూటీ కోర్సులో ప్రవేశానికి పదో తరగతి అర్హత ఉండి 18 నుంచి 40సంవత్సరాలలోపు మహిళలు అర్హులని తెలిపారు. ఈ శిక్షణ 75రోజులు పాటు అందిస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని ప్రాంగణాన్ని లేదా 8333921344లో సంప్రదించాలని సూచించారు.

ఎస్సీల సామాజిక సర్వేపై

అభ్యంతరాల స్వీకరణ గడువు పొడిగింపు

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కులాల సర్వే, సోషల్ ఆడిట్‌కు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి మధుసూదనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆ సచివాలయ పరిధిలో గల ఎస్సీ కులాల వివరాలు, ప్రజల సామాజిక తనిఖీ కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాల్సిందిగా కోరినట్లు వెల్లడించారు. ఈ గడువు గత నెల 30తో ముగిసిందని తాజాగా ఈనెల 7వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.

సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా

- తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధితో అనారోగ్య పీడితులైన పేదలకు భరోసా లభిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యానికి అవసరమైన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్నామని తెలిపారు. తాజాగా మరో నలుగురికి రూ.8లక్షల చెక్కులను బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశామన్నారు. కార్యక్రమంలో సయ్యద్ అన్వర్, కోట పిచ్చిరెడ్డి, మువ్వా శైలజ, జబీ, జాగర్లమూడి శ్రీనివాసరావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూళ్లలో డీఈవో ఆకస్మిక తనిఖీ

గుంటూరు(విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని మున్సిపల్ స్కూళ్లలో డీఈవో సీవీ రేణుక మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొత్తపేటలోని కాసు శాయమ్మ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలల్ని ఆమె పరిశీ లించారు. పాఠశాలల్లో అమలుచేస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పది విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ఏడాది పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతులు విద్యార్థులకు నిర్వహించాలని సూచించారు.

లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలి

● మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, మన్నవ సుబ్బారావు తదితరులు

గుంటూరు (విద్య), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నీతి నిజాయితీ, విలువలు విస్మరించకుండా నూతన లక్ష్యాలతో ముందుకు పోవాలని ఏఎస్ రామకృష్ణ అన్నారు. గుంటూరు కృష్ణనగర్‌లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేలండర్‌ను, డైరీని ఆయన మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమానికి బ్రహ్మకుమారీ సంస్థ నిర్వాహకులు ఉమారాజేశ్వరి అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ.. కోటి ఆశలతో, కొత్త కోరికలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారన్నారు. నూతన లక్ష్యాలను చేరుకునే విధంగా శ్రమించాలన్నారు. మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని సరికొత్త ఆశలు, ఆశయాలతో కొత్త సంవత్సరంలో ముందుకు పోవాలన్నారు. చెడు వ్యసనాలను విడనాడి, సత్సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తీభాయి, నెలకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు


ఇంజనీరింగ్ అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనధికార నీటి విక్రయాలకు అడ్డుకట్ట వేయకుంటే చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ లాడ్జి సెంటర్లోని హెచ్ఎల్ఆర్ ట్యాంక్, ఎస్వీఎన్ కాలనీ, జేకేసీ కాలేజి రోడ్, శ్యామలానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెచ్ఎల్ఆర్‌లో నెహ్రూనగర్ రిజర్వాయర్ నుంచి వస్తున్ననీరు, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాల రిజర్వాయర్లకు సరఫరాని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా విభాగ సిబ్బంది హాజరును పరిశీలించి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఇతరులు రిజర్వాయర్ పరిసరాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా ట్యాంకర్ల రిజిస్టర్‌ని తనిఖీ చేసి, అనధికార నీటి విక్రయాలకు చెక్ పెట్టాలని, నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జేకేసీ కాలేజీ రోడ్డుని పరిశీలించి, సెంటర్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, మార్కింగ్ చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ వరప్రసాద్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటిప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డీఈఈలు రమేష్‌బాబు, శ్రీనివాసరావు, మధుసూదన్, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుల గణన జాబితాపై సవరణకు జనవరి 7 వరకు గడువు

ఎస్సీ కుల గణన జాబితాలో సవరణలకు మంగళవారం ఆఖరి రోజు అని గతంలో ప్రకటించామని, ప్రజలకు మరింత గడువు ఇచ్చేందుకు ప్రభుత్వం జనవరి 7 వరకు పొడిగించిందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, విచారణ మేరకు తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని, జాబితాలో తమ వివరాలను సమగ్రంగా ఉండేలా చూసుకోవచ్చని తెలిపారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం కావాలని, ఎమినిటి కార్యదర్శులు లబ్ధిదారులతో జియోట్యాగ్ చేయించడంలో చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంజనీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ సీహెచ్ ఓబులేసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, హౌసింగ్ ఈఈ శంకర్రావు, ఉపా సెల్ పీవో రామారావు, డీఈఈలు, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడిగా ఆంజనేయులు

● రాజకీయాలకు అతీతంగా వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

● చాంబర్ ఎన్నికల్లో నిబంధనలు పాటించకుండా విమర్శలు చేయటం హాస్యాస్పదం


ఆంజనేయులును శాలువాతో సత్కరిస్తున్న అధ్యక్షుడు యేల్చూరి, కృష్ణమూర్తి, రాంబాబు తదితరులు

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ శాశ్వత గౌరవాధ్యక్షుడిగా ఆతుకూరి ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ మేరకు జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆతుకూరి మాట్లాడారు. చాంబర్ ఆఫ్ కామర్స్ శాశ్వత గౌరవాధ్యక్షుడిగా ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ముందుంటుందన్నారు. చాంబర్‌లో సభ్యత్వాలు పెంచటానికి మరింత చొరవ తీసుకోవాలని, తద్వారా చాంబర్ మరింత బలోపేతమవుతుందన్నారు. వ్యాపారులెవరైనా చాంబర్‌లో రూ.5010లతో శాశ్వత సభ్యత్వం పొందవచ్చన్నారు. చాంబర్ ఎన్నికల్లో పోటీ చేసే వారు ఎవరైనా నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల చివరి సమయంలో ఐడీ కార్డులుండాలని, పోలింగ్ వేదికను మార్చాలంటే కుదదన్నారు. సమస్యలేమైనా ఉంటే కార్యవర్గ సమావేశంలో పెట్టాలని, తరువాత తీర్మానం చేయాలని, కార్యవర్గం ఆమోదించిన తరువాత సమస్యలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించకుండా విమర్శలు చేయ కూడదన్నారు. చాంబర్ అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ప్రాంతాలకు అతీతంగా తన సమర్థతపై నమ్మకముంచి గెలిపించటంపై వ్యాపారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం అంజనేయులుకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో చాంబర్ కార్యవర్గ నాయకులు తూనుగుంట్ల నాగేశ్వరరావు, ఆతుకూరి నగేష్‌కుమార్, షరాబు కృష్ణమూర్తి, గొల్లపూడి కాశీ రాంబాబు తదితరులున్నారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తదితరులు

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రతి ఒక్కరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతనం సంవత్సర వేడుకల సందర్భంగా వాణిజ్య సముదాయాలు, గృహాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గృహాల ముందు రంగవల్లులను తీర్చిదిద్దారు. పట్టణంలోని కూడళ్లలో కేక్‌లు, మిఠాయిలు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి యువత ద్విచక్రవాహన ర్యాలీలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పొన్నూరు జర్నలిస్టు వెల్ ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహ్మద్ మునీరుద్దీన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూఇయర్ వేడుకలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొని కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులను ఆకట్టుకుంది. పొన్నూరు పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని పలు సైన్స్ నమూనా అంశాలను ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్, క్విజ్ ప్రోగ్రాంలో విజేతలను ఎంపిక చేసి బహుమతులను ప్రదానం చేశారు. వ్యక్తిగత విభాగంలో అనిల్ కుమార్‌కు ప్రథమ బహుమతి లభించింది. గ్రూప్ విభాగంలో సీహెచ్ నాగసాయి ఎం నాగరాజు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఉపాధ్యాయ విభాగంలో ఎం సౌజన్య 5వ వార్డు హైస్కూల్ ఉపాధ్యాయురాలు ప్రథమ బహుమతిని అందుకున్నారు. క్విజ్ విభాగంలో చింతలపూడి విద్యార్థులు ఖాజా మొహిద్దిన్ సూర్య ఈ జి అవినాష్ ప్రథమ బహుమతులను అందుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి మూడో తేదీన జిల్లా స్థాయి పోటీలలో మండలం తరఫున ప్రతినిధ్యం వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు శేష తల్పసాయి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శివలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా పీబీఎన్ కళాశాల ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

27మంది ఉద్యోగాలకు ఎంపిక

చేబ్రోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని చేబ్రోలు డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 27 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి శ్రీదేవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. 101 మంది హాజరు కాగా 27 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందించారు. జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఈశ్వరరావు, స్కిల్ హబ్ హనుమంతరావు, కో ఆర్డినేటర్ రామచంద్ పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భారతదేశ సుస్థిరాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో మంగళవారం మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం దేశానికి మన్మోహన్‌సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథాన తీసుకువెళ్లిన ఘనత మన్మోహన్‌సింగ్‌దే అన్నారు. ప్రపంచంలో భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందటంలో మన్మోహన్‌సింగ్ చేసిన కృషి ఎనలేనిదని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అందే దిలీప్ పొత్తూరి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక యడ్ల లింగయ్య కాలనీ వద్ద మంగళవారం చీరాలకు చెందిన ఉండ్రాల కుమార్‌బాబు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్ముతూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతని వద్ద ఆరు ఫుల్‌బాటిల్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎంఆర్‌పీకి మించి రూ.100 ఒకొక్క బాటిల్‌కి అదనంగా అమ్ముతున్నట్లు అందిన సమాచారంతో దాడులు నిర్వహించి నిందుతున్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి అర్బన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చెంచుపేట శబరి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. క్యాలెండర్లు పంపిణీ చేశారు. గ్రామ వైద్యుడిగా పనిచేసిన సంగమేశ్వరరావు, సాంబశివరావుల వర్ధంతి పురస్కరించుకుని ప్రకాష్, అన్నపూర్ణ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సుందరీకరణ పనులను వేగవంతం చేయండి

● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



సత్యనారాయణ పార్కులో పనులను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల, కమిషనర్ శేషన్న తదితరులు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పణంలో చేపట్టిన సుందరీకరణలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం పట్టణంలో తెనాలి సుందరీకరణలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలసి పరిశీలించారు. స్థానిక నందుల పేటలోని కవిరాజా పార్కులో జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం చినరావూరులోని సత్యనారాయణ పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను త్వరతగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలని ఆదేశించారు. అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను మంత్రి మనోహర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయలకులు తదితరులు పాల్గొన్నారు.

నందివెలుగును అభివృద్ధి పథంలో నడిపిస్తా

తెనాలి రూరల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివెలుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందివెలుగులో పాల్గొన్న మంత్రి మనోహర్ అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును అందించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామంలో రోడ్ల దుస్థితిని, పారిశుధ్యం, రేషన్ కార్డులు, పింఛన్, అనారోగ్యసమస్యలతో ఆపరేషన్‌కు సాయం అందించాలంటూ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల పవన్‌కుమార్, ఎంపీడీవో అత్తోట దీప్తి, పలు శాఖల అధికారలు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



నందివెలుగులో లబ్ధిదారుడికి పింఛన్ అందిస్తున్న మంత్రి మనోహర్, పక్కన సర్పంచ్ పవన్‌కుమార్

● పట్టణంలోని 3,4,5 వార్డుల్లో మంత్రి మనోహర్ పర్యటించారు. పింఛన్ అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్ల వాటిని పింపణీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పలుశాఖల అధికారులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకున్న మనోహర్

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రిమనోహర్‌ను నియోజకవర్గంలోని పలువురు ప్రజలు కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపి అర్జీలు అందించారు. త్వరితగతిన వాటిని పరిష్కరించి మంచి జరిగేలా చూస్తానని మంత్రిమనోహర్ వారికి హామీ ఇచ్చారు.

భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోండి: తహసీల్దార్ సిద్ధార్థ

కొల్లిపర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలపై రైతులు రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించటానికి వీలుకలుగుతుందన్నారు. దావులూరు రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 12 దరఖాస్తులు వచ్చాయని వాటిని విచారణచేసి త్వరలో పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, ఆర్ఐ కిశోర్ వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు

తెనాలి అర్బన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలపై విద్యుత్ భారం మోపవద్దని విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు కె.బాబుప్రసాద్ డిమాండ్ చేశారు. చెంచుపేటలోని ట్రాన్స్ కో ఈఈ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. ప్రైవేటీకరణ వల్ల ఏర్పడే సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, మహారాష్ట్రలో ఇలాగే చేసి ప్రభుత్వం ఇబ్బందులు పడిందని చెప్పారు. అదానీ కంపెనీ నుంచి విద్యుత్ కొని ఆ భారాన్ని ప్రజలపై వేయడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలులో కూడా అవినీతి ఉందని విచారణ చేయాలని కోరారు. ఈఈ చిరంజీవి, ఏడీఈ అశోక్‌కుమార్‌లతో విద్యుత్ సంస్కరణలపై చర్చించారు. హుస్సేన్‌వలి, శివనాగేశ్వరరావు, ధనలక్ష్మి, రవికుమార్, సాంబశివరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- శాంతిభద్రతల అమలులో రాజీపడబోం
- రేషన్ మాఫియాపై ఉక్కుపాదం
- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్, తదితరులు

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలు కోరిన అభివృద్ధిని చేసి చూపెడతామన్నారు. ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగించనున్నట్లు చెప్పారు. సహాయం కోరి, కష్టాల్లో ఉన్న వ్యక్తులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజల కోసమే వినియోగించనున్నట్లు వివరించారు. గత ఏడాది కూటమి పార్టీలు వైసీపీ ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై కలిసికట్టుగా పోరాటం సాగించి ప్రజల మన్ననలు పొందినట్లు చెప్పారు. ప్రజలు కూడా కూటమి పార్టీలకు సహకరించి 164 సీట్లు గెలిపించి అఖండ విజయాన్ని చేకూర్చినట్లు తెలిపారు. ఒక్క ఓటుతో అరాచక వైసీపీ పాలనను ప్రజలు అంతమొందించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను కట్టుబడి ఉండేలా పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. పెన్షన్ల పెంపు, రైతులకు ధాన్యం చెల్లింపులు, పంట నష్ట పరిహారం జమ వంటి అనేక నిర్ణయాలను త్వరితగతిని అమలు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన ధాన్యంకు రూ.600 కోట్లు జగన్ రెడ్డి రైతులకు బకాయిలు పెడితే వాటిని కూడా జమ చేసినట్లు చెప్పారు. అలాగే ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. ఆ రహదారులన్నింటిని మరమ్మతులు చేసి ప్రజల సమస్యలు తీరుస్తున్నట్లు వివరించారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని పెదకాకాని నుంచి కొప్పురావూరు వెళ్లే రహదారి పొన్నూరు మండలంలోని కట్టెంపూడి రహదారిని రూ.9 కోట్ల వ్యయంతో పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. పొన్నూరు పట్టణం అభివృద్ధి పరంగా వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన రహదారులు తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత రూ. 14 కోట్ల వ్యయంతో పట్టణంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, ఇంటింటికి కుళాయి వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవల మెప్మా విభాగంలో జరిగిన సమీక్షలో 225 బోగస్ గ్రూపులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 120గ్రూపులు ద్వారా మెప్మా అధికారులు, వైసీపీ నాయకులు, బ్యాంకు మేనేజర్లు రూ.5.90 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. పొన్నూరు పురపాలక సంఘంలో 6000 కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోమన్నారు. ఇప్పటికే రేషన్ మాఫియాపై కఠినచర్యలు అవలంభిస్తున్నట్లు చెప్పారు. తీరు మార్చుకోని వ్యాపారులపై ప్రభుత్వ ఉన్నతాధికారులు సహకారంతో పీడీ యాక్ట్‌లు అమలు చేయనున్నట్లు హెచ్చరించారు. అలాగే బర్నబాసు హత్య కేసులో సీఐడీ విచారణ జరుగుతుందని విచారణ వేగవంతం చేయాలని కోరామన్నారు. చేబ్రోలు బాలిక హత్య కేసు నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆలయాల పవిత్రతను వైసీపీ పాలకులు మంటగలిపారని ధ్వజమెత్తారు. ఆలయాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ ఉంటుందని స్పష్టం చేశారు. సాక్షి భవనారాయణ స్వామి ఆలయంలో జరిగిన మహా కుంభాభిషేకానికి అనుమతులు లేకుండా లక్షలాది రూపాయలు నిధులు వసూళ్లు చేయడమే కాకుండా దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. పెదకాకాని ఆలయ ప్రతిష్టలు మంటగలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరాంజనేయ స్వామి ఆలయంలో రెండేళ్ల క్రితం ప్రతిష్టించిన ధ్వజస్తంభం శిథిలమై పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దాతలు సమకూర్చిన 200కేజీల ఇత్తడిని వైసీపీ నాయకులు ఏం చేశారని ప్రశ్నించారు. పొన్నూరు పట్టణంలో వైసీపీ నాయకులు దొడ్డిదారిన హస్తగతం చేసుకున్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను ప్రజా అవసరాల కోసం వినియోగించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ రానున్న రోజుల్లో ఉంటుందని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తదితరులు

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రతి ఒక్కరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతనం సంవత్సర వేడుకల సందర్భంగా వాణిజ్య సముదాయాలు, గృహాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గృహాల ముందు రంగవల్లులను తీర్చిదిద్దారు. పట్టణంలోని కూడళ్లలో కేక్‌లు, మిఠాయిలు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి యువత ద్విచక్రవాహన ర్యాలీలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పొన్నూరు జర్నలిస్టు వెల్ ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహ్మద్ మునీరుద్దీన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూఇయర్ వేడుకలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొని కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులను ఆకట్టుకుంది. పొన్నూరు పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని పలు సైన్స్ నమూనా అంశాలను ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్, క్విజ్ ప్రోగ్రాంలో విజేతలను ఎంపిక చేసి బహుమతులను ప్రదానం చేశారు. వ్యక్తిగత విభాగంలో వి అనిల్ కుమార్‌కు ప్రథమ బహుమతి లభించింది. గ్రూప్ విభాగంలో సిహెచ్ నాగసాయి ఎం నాగరాజు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఉపాధ్యాయ విభాగంలో ఎం సౌజన్య 5వ వార్డు హైస్కూల్ ఉపాధ్యాయురాలు ప్రథమ బహుమతిని అందుకున్నారు. క్విజ్ విభాగంలో చింతలపూడి విద్యార్థులు ఖాజా మొహిద్దిన్ సూర్య ఈ జి అవినాష్ ప్రథమ బహుమతులను అందుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి మూడో తేదీన జిల్లా స్థాయి పోటీలలో మండలం తరపున ప్రతినిధ్యం వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు శేష తల్పసాయి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శివలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా పీబీఎస్ కళాశాల అధ్యాపకులు మాధవి ఉషారాణి ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భారతదేశ సుస్థిరాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథాన తీసుకువెళ్లిన ఘనత మన్మోహన్‌సింగ్ దే అన్నారు. ప్రపంచంలో భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, సూపర్ పవర్‌గా రూపొందటంలో మన్మోహన్‌సింగ్ చేసిన కృషి ఎనలేనిదని గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత, విద్యా హక్కు, సమాచార హక్కు చట్టం వంటి కీలక చట్టాలను రూపొందించి దేశ ప్రగతిని మార్చి వేశారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అందే దిలీప్ పొత్తూరి గిరిధర్, బొందలపాటి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ముసలయ్య, రేవంత్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

27మంది ఉద్యోగాలకు ఎంపిక



నియామక పత్రాలు అందుకుంటున్న అభ్యర్థులు

చేబ్రోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చేబ్రోలు డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 27 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి శ్రీదేవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. 101 మంది హాజరు కాగా 27 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందించారు. జిల్లా ప్లేస్మెంట్ అధికారి పి ఈశ్వరరావు, స్కిల్ హబ్ హనుమంతరావు, కో ఆర్డినేటర్ రామచంద్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులపై వాడివేడి చర్చ

● అధికారులను నిలదీసిన స్వపక్ష, విపక్ష సభ్యులు
● ప్యాచ్ వర్క్ పేరుతో గుంతలు తవ్వి వదిలేశారని ఆగ్రహం
● అవకతవకలపై విచారించి చర్యలు తీసుకుంటాం
● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన రోడ్ల ప్యాచ్‌వర్క్‌లలో అధికారుల పర్యవేక్షణ లోపంతో అవకతవకలు జరుగుతున్నాయని పురపాలక సంఘ అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మంగళవారం పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 62 అంశాలపై కౌన్సిల్ ఎదుట తీర్మానానికి ఉంచారు. మొదటి అంశం రోడ్లకు ప్యాచ్‌వర్క్స్ చర్చకు రాగా టీడీపీ కౌన్సిలర్ దేసు యుగంధర్ నిలబడి ప్యాచ్‌వర్కుల్లో డొల్లతనం కనపడుతుందని అధికారుల పర్యవేక్షణ లేదని నిలదీశారు. అదే అంశంపై పసుపులేటి త్రిమూర్తి లేచి ప్యాచ్ వర్క్ పేరుతో రోడ్లను పగలగొడుతూ రోజుల తరబడి పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా సదరు కాంట్రాక్టర్ పనుల చేస్తున్న తీరుపై ప్రశ్నించేందుకు ఫోన్‌ద్వారా సంప్రదిస్తున్నా కనీస స్పందన కూడా లేదని ఇది ముమ్మాటికీ అధికారుల అసమర్ధతే కారణమంటూ విరుచుకుపడ్డాడు. కాంట్రాక్టర్‌ల వద్ద మామూళ్లకు అలవాటు పడిన కొంతమంది అధికారుల తీరుతో ఈ పరిస్థితి ఉత్పన్నమైందని, ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. దీనిపై స్వపక్ష సభ్యులు కూడా తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేయడంతో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కౌన్సిల్ ఎదుట బదులిస్తూ పట్టణంలోని 40వార్డులలో 163 ప్యాచ్ వర్కులను గుర్తించి కాంట్రాక్టర్లతో పనులు చేపట్టామని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అవకతవకలు జరిగితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. 7వ డివిజన్‌లోని 34వ వార్డులో పారిశుధ్య పనులు, డ్రెయిన్‌ల నిర్వహణను శానిటరీ ఇన్‌స్పెక్టర్ సక్రమంగా నిర్వహించడం లేదని అతనిపై చర్యలు తీసుకోవాని కౌన్సిలర్ తాడిబోయిన బ్రహ్మేశ్వరావు చైర్‌పర్సన్ రాధికను కోరారు. దీనిపై సమాధానం చెప్పాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హెలెన్ నిర్మలను ఆదేశించగా ఆమె సమాధానమిస్తూ పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అజెండాలోని 11వ అంశమైన బుర్రిపాలెం రోడ్డులోని గాంధీ పార్కు రైతుబజార్ పక్కన హద్దునుంచి పార్కు కాంపౌండ్ లోపల టెంపరరీ షాపుల నిర్మాణానికి సంబంధించిన అంశంపై చర్చకు రాకుండానే వాయిదా వేశారు. మిగిలిన అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పలువురు కౌన్సిలర్‌లు తమ వార్డులలో వీధి దీపాలు వెలగడంలేదని, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడంలేదని, వీధి కుక్కల సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, అధికారులను నిలదీస్తున్న టీడీపీ కౌన్సిలర్‌లు త్రిమూర్తి, యుగంధర్ తదితరులు

2025 - 2026 బడ్జెట్ ఆమోదం

రానున్న 2025 - 2026 సంవత్సరానికి సంబంధించి పురపాలక సంఘ నూతన బడ్జెట్‌ను మగళవారం కౌన్సిల్ ఎదుడ ప్రవేశ పెట్టారు. రూ.92.31 కోట్ల ఆదాయానికి గాను రూ. 88.11 కోట్ల ఖర్చుగా అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సవరించిన అంచనాల ప్రకారం 2024 - 2025 సంవత్సర సాధారణ, మూలధన ఆదాయం రూ. 61.71 కోట్ల నుండి 2025 - 2026 సంవత్సర బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 75.78 కోట్లకు పెంచారు. పెంచిన ఆదాయం మొత్తం రూ. 17.71 కోట్లుగా అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో పలుశాఖల మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి చిత్రపటాన్ని అందించి గీతాకిషోర్‌ను సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

అగస్తేశ్వరుని దర్శించుకున్న గీతాకిషోర్ కుమార్

తెనాలి రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందివెలుగు అగస్తేశ్వరస్వామి వారి ఆలయాన్ని గ్రెనడా హై కమిషనర్ ఆఫ్ జనరల్ పసుపులేటి గీతాకిషోర్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయనకు పండితులు వేద ఆశీస్సులు అందించి గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల పవన్‌కుమార్, గ్రామ పెద్దలు కలిసి దుశాలువాలతో సత్కరించి స్వామి వార్ల చిత్రపటాన్ని బహూకరించారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

1250 మందికి అన్నదానం

పొన్నూరు టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కడప అమీన్ పీర్‌దర్గా పదో పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా అమీనుల్లా చిస్టివుల్ ఖాదరి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఇదార ఎ అమీనియా చిష్టియా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చిన పేదలు 1250 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ మునీర్ నిజాముద్దీన్, జిలాని, మీరావలి, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు దేవాలయాల్లో మంగళవారం 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, అత్తోట, దావులూరు గ్రామాల్లోని దేవాలయాల్లో, సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీ షిర్డిబాబా మందిరంలో సాయిబాబాను పండితులు ప్రత్యేక అలంరించారు. మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తమ ఇళ్లముంగిట రంగు, రంగులతో ముగ్గులు తీర్చిదిద్దారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి: ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఉల్లాస్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నిరక్షరాస్యత కారణంగా వివిధ పథకాల్లో లబ్ధిదారులు మోసాలకు గురవుతున్నారన్నారు. మహిళలు చదువు కోవడం వలన ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు పాటుపడండి

● డీఎస్పీ జనార్ధనరావు

తెనాలి, మారీసుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని రాబోయే కాలంలో మరింత నేరనియంత్రణకు కృషి చేయాలని డీఎస్పీ జనార్ధనరావు అన్నారు. మంగళవారం పట్టణ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సాధారణ పరిశీలనలో భాగంగా డీఎస్పీ జనార్ధనరావు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను సీఐ రమేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో కేసుల సంఖ్య కొంత తగ్గుముఖం పట్టిందన్నారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 320 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముందుగా త్రీటౌన్ సీఐ ఎస్ రమేష్‌బాబు, ఎస్సై ప్రకాశరావు, సిబ్బంది డీఎస్పీకి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు, ఎస్సై ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.